


# విజయభాను




విజయవాడ, మంగళవారం 03-10-2017 | VIJAYABHANU DAILY VIJAYAWADA EDITION | సంపుటి : 10 సంచిక : 120 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఉన్నత స్థాయిలో
# అమరావతి నిలవాలి

- నదుల అనుసంధానం పూర్తికావాలి
- దుర్గమ్మను ప్రార్థించిన బాలకృష్ణ



ఇంద్రకీలాద్రి: రాష్ట్ర రాజధాని అమరావతి అత్యున్నత స్థాయిలో నిలవాలని జగన్మాత దుర్గమ్మను కోరుకున్నట్లు హిందుపురం ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ అన్నారు. దసరా మహోత్సవాల్లో శ్రీరాజరాజేశ్వరీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను బాలకృష్ణ దర్శించుకున్నారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చిన బాలకృష్ణకు దేవస్థానం అధికారులతో పాటు తరువాయి 2లో

## స్వచ్ఛ భారత్..
# ఇది ప్రజల విజయం

- సవాళ్లను చూసి మనం ఏనాడు భయపడం
- స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో త్వరలో క్లీన్ ఇండియా
- ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ: స్వచ్ఛభారత్ అభియాన్ మూడో వార్షికోత్సవాన్ని రాజధాని దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ... స్వచ్ఛభారత్ విజయవంతమవడానికి 125 కోట్ల మంది భారతీయులే కారణమని పేర్కొన్నారు. భారతీయులందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాలువంచుకున్నారని అన్నారు.

నేడు దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. కానీ వాటిని చూసి మనం ఏనాడు భయపడి పారిపోలేదు. ధైర్యంగా ముందుకు సాగుతున్నాం, వాటిని అధిగవించేందుకు ప్రయత్నిస్తున్నాం. వెయ్యి మంది తరువాయి 2లో

# చేనేత, హస్త కళారూపాలను కొనుగోలు చేయండి

## సరాస్ ప్రదర్శనను సందర్శించిన మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

విజయవాడ: తయారీదారుడే అమ్మకందారుగా చేనేత, హస్తకళారూపాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, వాటిని కొనుగోలు చేసి కళాకారులను ప్రోత్సహించాలని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. విజయదశమి సందర్భంగా స్వరాజ్య మైదానంలో అఖిల భారత డ్వాక్రా ప్రదర్శన సరాస్‌ను ఆయన పరిశీలించారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమైన చేనేత, హస్త కళారూపాలను కొనుగోలు చేసి వాటిని ప్రోత్సహించాలని కోరారు. 27 రాష్ట్రాల నుంచి 300 స్టాల్స్ ఈ ప్రదర్శనలో చోటు చేసుకున్నాయని, ప్రభుత్వం ఆదరించడం వల్లే ఇవి ఏర్పాటు చేశారన్నారు. అక్టోబరు 8 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ తరువాయి 2లో







జాతిపిత మహాత్మాగాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని విజయ్‌ఘాట్ మరియు రాజ్‌ఘాట్ వద్ద నివాళులర్పించిన ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు.

# అనంత ఆస్పత్రిని పరిశీలించిన మంత్రి కామినేని



అనంతపురం: సహజ మరణాలపై వివాదం సరికాదు. ఇలా చేస్తే సామాన్య, మధ్య తరగతి రోగులు ఆస్పత్రికి రావడానికి భయపడుతున్నారు. అప్పులు చేసి ప్రైవేట్‌కు వెళ్లే ప్రమాదం ఉంది. అనంత ఆస్పత్రిలో నాణ్యమైన, మెరుగైన వైద్యం అందుతోంది. ఒకేరోజు పది మంది మృతి చెందిన ఘటనపై ఇప్పటికే నిపుణులతో కమిటీ వేశాం. అలాగే ఆస్పత్రికి రావాల్సిన 510 పోస్టులపై కొత్త జీవో వస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలో జారీ అయిన జీవో 124 చెల్లదని... మంత్రి కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం ఆయన అనంత ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, కలెక్టర్ వీరపాండియన్, డీఎంఈ బాబ్జీలతో కలిసి అనంత ఆస్పత్రి ఏఎంసీ విభాగాన్ని పరిశీలించారు. అక్కడ రోగులతో మాట్లాడారు. ఏయే జబ్బులతో వచ్చారు. వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందన్న దానిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యుల తరువాయి 2లో

# 50కి చేరిన లాస్‌వెగాస్ మృతుల సంఖ్య



లాస్‌వెగాస్: లాస్‌వెగాస్‌లోని ఓ మ్యూజిక్ ఫెస్టివల్‌లో జరిగిన కాల్పుల ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. దాదాపు 50 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. కాల్పులు జరిపిన వ్యక్తిని 64ఏళ్ల స్టీఫెన్ పెడాక్‌గా గుర్తించారు. స్టీఫెన్ స్థానికుడేనని పోలీసులు తరువాయి 2లో

# పెరోల్‌కు చిన్నమ్మ దరఖాస్తు!



బెంగుళూరు: దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే నేత జయలలిత నెచ్చెలి వీకే శశికళ పెరోల్‌కు దరఖాస్తు చేసినట్లు టీటీవీ దినకరన్ ప్రకటించడం ఆసక్తి రేపుతోంది. జయలలిత అక్రమాస్తుల కేసులో తరువాయి 2లో

## కోహ్లీ నెం. 1

వార్త 8లో..



## టేకిట్ ఈజీ



గాంధీ, శాస్త్రీలాంటి ఇద్దరు మహానేతలను స్మరించుకునే రోజు మనందరికీ ఎంతో శుభదినం!!




## శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరం

### శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవములలో ముఖ్యమైన పర్వదినములు

| | | | |
|---|---|---|---|
| తే 02.10.2017దీ | తొలేళ్లు ఉత్సవము | తే 17.10.2017దీ | ఉయ్యాల కంబాల ఉత్సవము |
| తే 03,10.2017దీ | సిరిమాను ఉత్సవము | తే 18.10.2017దీ | చండీ హెూమం, పూర్ణాహుతి, దీక్ష విరమణ (వనం గుడి వద్ద) |
| తే 10.10.2017దీ | తెప్పోత్సవము | | |

### శ్రీ పైడితల్లి అమ్మవారి నిత్య అన్నదాన పథకం

| | |
|---|---|
| 1. రూ. 5,116/-లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం.లో ఒక రోజు | 25 మందికి అన్నదానం |
| 2. రూ. 2,116/-లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం.లో ఒక రోజున | 10 మందికి అన్నదానం |
| 3. రూ. 1,116/-లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం.లో ఒక రోజున | 5 మందికి అన్నదానం |
| 4. రూ. 200/-లు చెల్లించిన వారములో ఒకరోజు | 10 మందికి అన్నదానం |
| 5. రూ. 100/-లు చెల్లించిన వారములో ఒకరోజు | 5 మందికి అన్నదానం |

విరాళములు స్వయముగా గాని, బ్యాంకు డీడీల ద్వారా కానీ చెక్కుల ద్వారా కానీ, మనియార్డర్ల ద్వారా కాని శ్రీ కార్యనిర్వహణాధికారి, శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరం వారి పేరున చెల్లించి రశీదు పొందవచ్చును.

గమనిక : రూ. 5.116/-లు లేదా అంతకంటే ఎక్కువ విరాళము చెల్లించిన వారికి మాత్రమే అన్నదానం ఇంటిమేషన్లు పంపబడును

గౌ. శ్రీ పి. అశోక్ గజపతిరాజు గారు, వ్యవస్థాపక ధర్మకర్త | సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి (ఎఫ్ఏసి)




# గౌరి లంకేశ్ హత్యపై మౌనం వీడరేం?



బెంగళూరు : "పాత్రికేయురాలు గౌరిలంకేశ్ హత్యకు గురైన తరువాత ఎవరు సంబరాలు చేసుకున్నారో అందరికీ తెలుసు. హత్యపై నేటికీ ప్రధాని నరేంద్ర మోదీ నోరు విప్పలేదు. ఆయన బాగా నటించేందుకు ప్రయత్ని స్తున్నారని ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రై దుయ్యబట్టారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భారతీయ ప్రజాస్వామిక యువజన ఫెడరేషన్ (డీవ్కైఎఫ్ఐ) 11వ రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రై మాట్లాడుతూ హంతకుల్ని ఇప్పటి వరకు కనిపెట్టలేకుండా పోవచ్చు. కాని సంబరాలు ఎవరు చేసుకున్నారో అందరికీ తెలుసని అన్నారు. సినీనటుల అభిమానులు, తమ అభిమాన నటుడి కటౌట్‌కు పూలదండలు, క్షీరాభిషేకం చేసే బదులు అందుకయ్యే ఖర్చు మొత్తాన్ని పేదలకు ఇవ్వాలని సూచిం చారు. ప్రజల్లో అజ్ఞానులు ఉన్నంత కాలం రాజకీయాల్లో చెడ్డవారు కొనసాగుతారని అన్నారు. అలాంటి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. యువత ఎన్నికల రాజకీయాల్లోకి రావాలని, దీనివల్ల మంచి నాయ కత్వం వస్తుందన్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.రాజశేఖర్‌మూర్తి మాట్లాడుతూ కోట్లాది మంది యువతీ యువకులు ఉపాధి లేక బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారికి భద్రత లేకుండా పోయిం దన్నారు. సంఘం కార్యకర్తలు మైసూరు బ్యాంకు కూడలి నుంచి ప్యాలెస్ దారిలోని కొండజ్జి భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షుడు మహ్మద్ రియాస్, రాష్ట్ర అధ్యక్షుడు మునీర్ కట్టపల్ల, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మీనాక్షి సుందరం, ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు అంబరీష్, ఆర్.శ్రీనివాస్, కె.ఎస్.విమల తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నెస్సెస్ ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమాలు

బ్రహ్మపుర బజారు : స్థానిక మహామయి మహిళా మహా విద్యాలయ కళాశాల, ఎన్నెస్సెస్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజులుగా ఎన్నెస్సెస్ పూజా ప్రత్యేక శిబిరంలో వివిధ కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు. కళాశాల విద్యా ర్థినులు పలు చైతన్య కార్యక్రమాలు, ర్యాలీ లతో వివిధ కూడళ్లలో వీధి నాటికలను ప్రదర్శిం చారు. నగరంలోని వివిధ కూడళ్లలో వాననీటిని కాపాడుకుంటూ భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ఉండేలా తగిన జాగ్రత్తలపై వివ రిస్తూ విద్యార్థినులు వీధినాటికను ప్రదర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థినులు స్వచ్ఛ భారత్ నీటి సంరక్షణ, మొక్కలు నాటడం, తదితర కార్యక్రమాలను చేపట్టారు. ఆదివారం స్థానిక పూర?బాసి కాలనీలో కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ప్రముఖ నేత్ర వైద్య నిపుణుడు బి. నాగేశ్వర సుబుద్ధి కాలనీ వాసులకు కంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. శిబిరంలో ఆయా కార్యక్రమాలను కళాశాల ప్రిన్సిపల్ రాధాచరణ్ సాహు, కళాశాల ఎన్నెస్సెస్ ప్రోగ్రాం అధికారి స్వర్ణలత పట్నాయక్ తది తరులు పర్యవేక్షించారు.

## మహోన్నతమైన చరిత్ర మనది



పర్లాఖెముండి : స్వరాజ్య సంగ్రామంలో మహోన్నతమైన దేశభక్తులైన నాయకులు జాతిని మేల్కొపే ప్రయత్నం చేశారని ఆర్ఎస్ ఎస్‌కు చెందిన ప్రముఖులు సురేష్‌కుమార్ సాహుకార్ అన్నారు. విజయదశమి రోజున ఆర్.ఎస్.ఎస్. వ్యవస్థాపన దినోత్సవం సంద ర్భంగా సరస్వతీ శిశుమందిర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డా.హెగ్డే వార్ ఆ సంగ్రామంలో పాల్గొన్నారని, దేశానికి రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యంతోపాటు మన సంస్కృతి కూడా పరిరక్షించాలని ఆయన కోరు కునేవారన్నారు. ఆంగ్లేయులు మన సంస్కృతిని దెబ్బతీయడానికి విఫలయత్నం చేశారన్నారు. ప్రపంచంలో అత్యంత ప్రాచీన సంస్కృతి మనది అందుకు మన నదుల పేరులే నిదర్శనమని వివరించారు. సంస్కృ తంలో రాసిందే చదవ డం(ఉచ్చరిండటం) జరుగుతుందని, ఆంగ్లంలో అలా ఉచ్చరిం చలేమన్నారు. మనది ప్రాచీనమైన జాతి అని చెబుతూ ఆర్యుల చరిత్ర వివరిం చారు.

నేడు మాతృభూమి, సంస్కృతి ఆధారంగా సంపూర్ణ సమాజాన్ని సంఘ టిత పరిచే మహ కార్యక్రమాన్ని సంఘం స్వీకరించిందన్నారు. అనాధి పాణిగ్రహి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సంఘ్ అభి మానులు పాల్గొన్నారు.


### ఘనంగా తెలుగు వెలుగు


## సంక్షేమ సంఘ వ్యవస్థాపక దినోత్సవం

చెన్నై : తెలుగు వెలుగు సంక్షేమ సంఘం వ్యవస్థాపక దినోత్సవం చెన్నై టీనగర్‌లోని వి.కె.సి.కల్చరల్ సెంటర్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నగరంలోని తెలుగు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శంకర్ (తిరువొత్తి యూర్‌లోని రామకృష్ణ మహోన్నత పాఠశాల), ధనలక్ష్మి (టీనగర్ కేసరి పాఠశాల), రమాగౌరి (మైలాపూర్ కేసరి పాఠశాల), పద్మావతి (ఐసీఎఫ్ పాఠశాల), విజయలక్ష్మి (జె.ఆర్.టి. అగరం పాఠశాల), మోహన్ నాయుడు (శ్రీకనక దుర్గ మహోన్నత పాఠశాల) తదితరులను శాలు వాలు, అవార్డులతో సత్కరించారు. కార్య క్రమంలో అల్లింగం రాజశేఖర్ మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా దార్ల బుజ్జిబాబు రచిం చిన 'నేనే నెంబర్ 1' పుస్తకాన్ని సౌత్ ఇండియా తెలుగు ఫెడరేషన్ అధ్యక్షులు దొర్నా దుల సత్యనారాయణ ఆవిష్కరించగా తొలి ప్రతిని రచ యిత డాక్టర్ బెల్లంకొండ నాగేశ్వర రావు స్వీకరిం చారు.

కార్యక్రమంలో హిందూస్తాన్ పెట్రో లియం సీనియర్ మేనేజర్ సీతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మొహర్రం





చెన్నై : రాష్ట్రంలో మొహర్రంను భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. మొహ్రం సందర్భంగా చెన్నై రాయపేటలోని డాక్టర్ బెసెంట్ రోడ్డు నుంచి షియా ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. బ్లేడ్లు, పదునైన ఆయుధాలతో తమ శరీరాన్ని గాయ పరుచుకుంటూ థౌజండ్‌లైట్స్‌లోని మసీదు వరకు ర్యాలీగా వచ్చారు.

అదేవిధంగా వేలూరు సైదాపేటలోనూ షియా ముస్లింలు మొహర్రంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## ఘనంగా ముగిసిన దసరా సంబరం

బళ్లారి : విజయదశమిని పురస్కరించుకుని స్థానిక హొసపేటె రోడ్డులోని రామేశ్వరీ నగర్ వెంకటేశ్వర ఆలయంలో రావణ దహనం కార్య క్రమం వైభవంగా జరిపారు. తొలుత స్వామివారికి విశేష అభిషేక పూజలు జరిపారు. అనంతరం ఉభయ దేవేరుల సమేత శ్రీనివాసు డిని పట్టు వస్త్రాలతో అలంకరించి ఆదిశేష వాహనంలో వూరేగించారు. వేలాది భక్తుల సమక్షంలో దశకంఠ రావణ ప్రతిమను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వేషధారణ భక్తులను అలరింపజేసింది. భక్తు లందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ మహేష్ ఆగీవాల్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. శరన్న వరాత్రులు చివరి రోజున పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు. దానప్ప వీధిలోని పెద్దమ్మకు విశేష పుష్పాలతో అలంకరించారు. నగరేశ్వరి, పార్వతి ప్రతిమలను వివిధ రూపాలలో అలంకరించారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి

### కలెక్టర్ సుందరవల్లి

తిరువళ్ళూరు : గాంధీ జయంతి రోజున సోమవారం ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేయాలని కలెక్టర్ సుందరవల్లి సూచించారు. పూనమల్లి యూనియన్ వెల్లవేడు ప్రాంతంలో డెంగీ నియంత్రణపై అవ గాహన ర్యాలీని ఆమె ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ మహిళలు తమ ఇంటి పరిసరాలనే కాకుండా వీధు ల్లోనూ చెత్త లేకుండా చూడాలన్నారు. అపరిశుభ్రత, డెంగీకి సంబంధించి 1077 ఉచిత నెంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు వారం రోజులపాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైయివేటు పాఠశాలల్లో ఆరోగ్య శాఖ తరపున నేల వేప రసం పంపిణీ చేస్తారన్నారు. 42 సంచార వైద్య బృందాల ద్వారా రోజుకు 84 వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తరువాత అరణ్‌వాయిల్ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి డెంగీ నియంత్రణ చర్యలను ఆమె పరిశీలించారు. ప్లాస్టిక్ క్యాన్‌లు, నీటి తొట్టెలను శు భ్రంగా ఉంచుకోవాలని, వర్షపునీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసు కోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్ తదితరలు పాల్గొన్నారు.

## ఘనంగా సంతోషిమాత కుంభోత్సవం

బళ్లారి : భగవంతుని ఆరాధనలో భక్తితో పాల్గొంటేనే మానవ జన్మకు ముక్తి అని వ్యాసరాజమఠం ఉత్తరాధికారి విద్యా విజయ తీర్థ భక్తులకు ఉపదేశించారు. స్థానిక రేడియోపార్కులోని వ్యాస రాజమఠంలో ఏర్పాటుచేసిన తులాభార కార్యక్రమంలో ఆయన పాల్గొని వెంకటేశ్వర కల్యాణంపై ఉపన్యసించారు. ధార్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. శ్రీనివాసుడి కల్యాణ తంతును వివరిం చారు. ఈ సందర్భంగా నిత్యావసర సరకులతో స్వామికి తులా భారం చేశారు. ఈ కార్యక్రమంలో మధ్వసంఘం ప్రముఖులు విజయసింహ, రామమూర్తి, పాండురంగాచార్, శ్రీనివాసాచార్, భీమరావు కులకర్ణి, అశోక్, భక్తులు పాల్గొన్నారు.

## గాంధీ పురస్కారానికి ఎంపికైన గ్రామాలు

బళ్లారి : స్వచ్ఛ భారత్ మిషన్ పథకంలో భాగంగా 2016-17లో జిల్లాలోని 7 తాలూకాల నుంచి ఏడు గ్రామాలను గాంధీ గ్రామ పురస్కారానికి ఎంపిక చేశారు. బెంగళూరులోని ప్యాలెస్ మైదా నంలో జరిగే కార్యక్రమంలో పురస్కారం అందజేస్తారని జిల్లా పరి షత్ ముఖ్య కార్యనిర్వహక అధికారి త్తెలిపారు. బళ్లారి తాలూకాలో సోమసముద్రం, కూడ్లిగిలో శివపుర, సండూరులో దేవగిరి, సిరుగుప్పలో కుడదరహాళ్, హగరిబొమ్మనహళ్లిలో బ్యాసిదగేరి, హడగలిలో హ్యారాడ, హొసపేటెలో హొసూరు గ్రామాలు పురస్కారానికి ఎంపికైనట్లు తెలిపారు. స్థానిక జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరంలో జిల్లా బాధ్యమంత్రి సంతోష్‌లాడ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారి కార్యాలయం సభాభవనంలో మరో కార్యక్రమం ఆచరిస్తారని తెలిపారు.

## రాజరాజేశ్వర రూపంలో జగన్నాథుడు

గోపాలపూర్ : విజయదశమి పర్వదినం పురస్కరించుకుని పూరీ శ్రీక్షేత్రం భక్తజనంతో కళకళలాడింది. ఆలయం లోపల రత్న సింహా సనంపై జగన్నాథుని రాజరాజేశ్వర(సున్నాభేషో) రూపం తిలకిం చడానికి ఆలయం ముందు భక్తులు బారులుదీరారు. బారికేడ్ వ్యవస్థ, గట్టి బందోబస్తు మధ్య రోజంతా భక్తులను దర్శనానికి అనుమతించారు. దసరా పర్వదినాన శ్రీక్షేత్రం లోపల ఆనవాయితీ మేరకు సున్నాభేషో ఏర్పాటవుతున్న సంగతి విధితమే. ఈ సంద ర్భంగా జగన్నాథ, బలభద్ర, సుభద్రల దర్శనం శుభకరమన్న నమ్మకం ఉంది. కాగా ఆశ్వయిజ పురుషోత్తమ క్షేత్రంలో కార్తీక సేవలు, రాధా, దామోదర వ్రతాలకు తెరలేచింది.

## విద్యుత్తు గ్రిడ్ ప్రారంభం



బరగఢ్ : బరగఢ్ సమితి కంటాపల్లి గ్రామంలో 32కేవీ విద్యుత్తు గ్రిడ్ ప్రారంభోత్సవం జరిగింది. విద్యుత్తు శాఖ జిల్లా కార్యానిర్వాహణాధికారి సుశీల్ శత్పథి అధ్యక్షతన జరిగిన కార్య క్రమానికి మంత్రి బద్రినారాయణ పాత్ర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎంపీ ప్రభాస్ సింగ్, ఎమ్మెల్యే దేబేష్ ఆచార్య తదితరులు పాల్గొన్నారు. దీర్ఘకాలంగా ఇక్కడి ప్రజలు విద్యుత్తు కష్టాలు పడు తున్నారని దీని వల్ల సమస్యలు తొలగుతాయని దేబేష్ ఆచార్య తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## ఉన్నత స్థాయిలో అమరావతి నిలవాలి

పాలకమండలి సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ముఖ్యమంత్రి సంకల్ప దీక్షతో చేపట్టిన అమరావతి రాజధాని నిర్మాణం, నదుల అనుసంధానం విజయవంతంగా పూర్తి కావాలని, అందుకు దుర్గమ్మ ఆశీస్సులు లభించాలని వేడుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పాలకమండలి ఛైర్మన్ గౌరంగబాబు, సభ్యులు శంకర్‌బాబు, పద్మశేఖర్, ధర్మారావు, పీఆర్వో అచ్యుత రామయ్య పాల్గొన్నారు.

## చేనేత, హస్త కళారూపాలను కొనుగోలు చేయండి

సంస్థ అధ్యక్షుడు వర్ల రామయ్య మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటు చేసిన వస్తువులు నాణ్యత పరంగా అత్యద్భుతంగా ఉన్నాయని తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారుల ఉత్పత్తులు చాలా ఆకర్షణీయంగా ఉన్నాయని మెచ్చుకున్నారు. నిర్వాహక సంస్థల అధికారులను మంత్రి జ్ఞాపికలతో సత్కరించారు.

### అనంత ఆస్పత్రిని పరిశీలించిన మంత్రి కామినేని

సంఘం (ఏపీజీడీఏ) కార్యాలయంలో ఆస్పత్రి అధికారులు, ప్రొఫెసర్లతో మాట్లాడారు. సర్వజన ఆస్పత్రిలో ఒకేరోజు పది మంది చనిపోయారన్న విషయాన్ని మీడియాలో చూశా. వెంటనే ఆస్పత్రి పర్యవేక్షకుడు, కలెక్టర్‌తో మాట్లాడా. కలెక్టర్ ఆస్పత్రికి వచ్చి విచారించారు. ఇవన్నీ సహజ మరణాలేనని చెప్పారు. కర్నూలు ఆస్పత్రి వె%ద్య పర్యవేక్షకుడు ఆచార్య చంద్రశేఖర్‌ను ఇక్కడికి పంపించాం. ఆయన కూడా విచారించారు. ఏఎంసీలో జరిగే మరణాలన్నీ సాధారణమేనని మంత్రి పేర్కొన్నారు. వీటిపై రాద్ధాంతంచేయడం తగదన్నారు.

పీజీ సీట్లు వస్తాయి

ఇక్కడి ఆస్పత్రిలో 500 పడకలు ఉన్నాయి. మరో 250 పడకలు వస్తున్నాయి. ఇందుకు రూ.60 కోట్లు మంజూరైందని మంత్రి కామినేని తెలిపారు. సూపర్‌స్పెషాల్టీ ఆస్పత్రి నిర్మాణంలో ఉందని, ఐదారు మాసాల్లో అందుబాటులోకి వస్తుందని చెప్పారు. అన్ని శాఖలకు పీజీ సీట్లు తెప్పించే బాధ్యత తనదేనన్నారు. ఇప్పటికే ప్రిన్సిపల్ న్యూదిల్లీకి వెళ్లి ఎంసీఐను సంప్రదించి వచ్చారన్నారు. జీవో 124 ఇక చెల్లదు. దీని స్థానంలో కొత్త జీవోను తీసుకొస్తున్నాం. నిర్దేశిత పోస్టులన్నీ భర్తీ చేస్తామన్నారు. సీటీ స్కానింగ్ వచ్చింది. వారం పది రోజుల్లో ఎంఆర్ఐ యంత్రాన్ని కూడా నెలకొల్పుతామని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ కొత్త జీవోను త్వరగా తీసుకురావాలని, వెంటనే పోస్టులను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. టౌన్ బ్యాంకు అధ్యక్షుడు మురళీ, ఆస్పత్రి అధికారి డాక్టర్ జగన్నాథ్, ప్రిన్సిపల్ ఆచార్య వెంకటేశ్వర్‌రావు, ఆర్ఎంఓ డాక్టర్ లలిత, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డీసీహెచ్ఎస్ డాక్టర్ రమేష్‌నాథ్ పాల్గొన్నారు.

## ఇది ప్రజల విజయం

మహాత్మా గాంధీలు, లక్ష మంది నరేంద్రమోదీలు, అన్ని రాష్ట్రాల సీఎంలు, ప్రభుత్వాలు వచ్చినా స్వచ్ఛ్ భారత్ కల సాకారం అయ్యేది కాదు... కానీ 125 కోట్ల మంది భారతీయుల వల్లే అది సాధ్యమైందని కొనియాడారు. స్వచ్ఛభారత్ ఉద్యమం వల్ల సమాజంలో సానుకూలమైన పోటీ వాతావరణం నెలకొందని, అది స్వచ్ఛ ర్యాంకులను చూస్తే తెలుస్తోందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ ఉద్యమం కోసం ప్రజలు ఎంత కృషి చేశారో అర్థమవుతుంది, దేశమంతా క్లీన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని స్వాగతించింది. ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. నేడు ఇది సామాన్యుడి ప్రచార కార్యక్రమం అని మోదీ పేర్కొన్నారు. యునిసెఫ్ నివేదిక ప్రకారం దేశంలోని 10 వేల కుటుంబాలకు ఇంకా మరుగుదొడ్డి సదుపాయం లేదని, ఇలాంటి ఒక్కో కుటుంబానికి వ్యాధుల కారణంగా ఏడాదికి రూ.50 వేలు వరకు ఖర్చుచేస్తున్నారని తెలియజేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ సృష్టించిన 'సానుకూల స్ఫూర్తిని' ప్రధాని మోదీ ప్రశంసించారు. 'పరిశుభ్రత ర్యాంకింగ్స్ కోసం సంస్థలు ఎలా పని చేస్తున్నాయని విషయాన్ని ఇది రుజువు చేస్తుందని అని మోదీ కితాబిచ్చారు.

## 50కి చేరిన లాస్‌వెగాస్ మృతుల సంఖ్య

వెల్లడించారు. లాస్‌వెగాస్ స్ట్రిప్‌లో నిర్వహిస్తున్న ది రూట్ 91 హార్వెస్ట్ కంట్రీ సంగీత కార్యక్రమం జరుగుతున్న కార్యక్రమంలో చొరబడిన దుండుగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మాన్‌డ్లే బే హోటల్‌లోని 32వ అంతస్తుకు చేరుకున్న అతడు తొలుత అక్కడ ఉన్న భద్రతా సిబ్బందిని కాల్చి చంపాడు. అనంతరం మ్యూజిక్ ఫెస్టివల్‌కు హాజరైన వారిపై తూటాల వర్షం కురిపించాడు. తుపాకీ పేలుళ్ల చప్పుడు వినిపించేసరికి భయభ్రాంతులకు గురైన ప్రజలు ఒక్కసారిగా పరుగులు పెట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న భద్రతా దళాలు దుండగుడిపై కాల్పులు జరపడంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు.

## పేరోల్‌కు చిన్నమ్మ దరఖాస్తు!

దోషిగా తేలడంతో శశికళ ప్రస్తుతం బెంగళూరు పరప్పన అగ్రహారం కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న విషయం తెలిసిందే. ఆమె భర్త నటరాజన్ ఆరోగ్యం క్షీణించడంతోనే శశికళ పెరోల్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. గత కొంత కాలంగా కాలేయం, మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న నటరాజన్ గ్లెనెగిల్స్ గ్లోబల్ హెల్త్ సిటీ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శశికళ తన భర్తను చూసేందుకు 15 రోజులు పెరోల్ కోరారని దినకరన్ తెలిపారు. శశికళ పెరోల్ పై వస్తే తమిళనాడు రాజకీయాలు మరిన్ని మలుపులు తిరిగే అవకాశం ఉంది. శశికళ రాజకీయ జీవితాన్ని భూస్థాపితం చేసేందుకు తమిళనాడు సీఎం పళనిస్వామి, మాజీ సీఎం పన్నీరు సెల్వం ప్రణాళికలు రచించడం, రిసార్టులో ఉన్న దినకరన్ వర్గం ఎమ్మెల్యేలు, కేసులు, అరెస్టులకు భయపడి తిరిగి చెన్నై చేరుకోవడం నేపథ్యంలో టీటీవీ దినకరన్ చేసిన ప్రకటన ఆసక్తి రేపుతోంది. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పెరోల్‌కు దరఖాస్తు చేశామని, రేపు ఉదయానికి ఆమె బయటకు రావచ్చని మీడియాతో దినకరన్ అన్నారు. అలాగే తమ లాయర్లు 15 రోజులు పెరోల్ కోసం దరఖాస్తు చేశారు కానీ కోర్టు ఎన్ని రోజులు మంజూరు చేస్తుందో తెలియదని పేర్కొన్నారు. శశికళ బయటకు వచ్చిన తర్వాత నటరాజన్‌కు కాలేయ మార్పిడి చికిత్స నిర్వహించాలని భావిస్తున్నారు. జయలలిత మృతి చెందిన తర్వాత తమిళ రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. అన్నాడీఎంకే రెండుగా చీలిపోవడం, ఆ తర్వాత అనూహ్యంగా పళని, పన్నీర్ వర్గాలు ఏకమవడమే కాదు, ప్రధాన కార్యదర్శి పదవి నుంచి శశికళను తప్పించారు.

## వైభవంగా రథోత్సవాలు

కారటగి : కారటగిలోమహిళలు ప్రత్యేకంగా నిర్వహించిన శ్రీదేవి రథోత్సవం వైభవంగా జరిగింది. స్థానిక జేపీనగర్‌లోని ఆలయం నుంచి ప్రారంభమైన రథం నవలి కూడలి వరకు సాగి తిరిగి ఆలయానికి చేరుకుంది. భక్తిశ్రద్ధలతో రథానికి పూలు, పండ్లు, ఖర్జూరం సమర్పించు కున్నారు. గత 11 సంవత్సరాలుగా ఏటా ఇక్కడ విజయదశమి మరుసటి రోజున మహిళలచే రథోత్సవం జరుగుతుంది. ఆలయంలో దేవీ శరన్నవరాత్రులకు తెరపడింది. స్థానికులు, చుట్టుపక్కల గ్రామాలు, క్యాంపుల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కంప్లి: పట్టణం, చుట్టుపక్కల గ్రామాల్లో విజయదశమి సాయంత్రం అమ్మవార్ల రథోత్స వాలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. వినాయక నగర్‌లో బన్ని మహంకాళి, చక్కెర కర్మాగార ప్రాంతంలో కాళికాదేవి రథోత్సవాలు జరిగాయి. ప్రజలు రథాలకు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాల్లో విశేష పూజలు జరిగాయి. సిద్దరాం పుర కదళీమఠంలో శ్రీదేవి పురాణ ప్రవచనం ముగిసింది. శ్రీదేవి విగ్రహాన్ని వూరేగించారు. మహిళలు నిండు కలశాలతో వెంటరాగా కదళీ మఠం నుంచి ప్రారంభమైన వూరేగింపు ప్రధాన వీధుల్లో కొనసాగింది. అనంతరం మఠంలో ఏర్పాటుచేసిన ధార్మిక సభలో ఉరవకొండ డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామీజీ మాట్లాడుతూ పురాణ శ్రవణం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. చిదానందతాత నేత ృత్వం వహించిన ఈ కార్యక్రమంలో వివిధ మఠాధీశు లు, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీరామనగర్: విజయదశమి సందర్భంగా కనకదుర్గాదేవి ఉత్సవ విగ్రహ వూరేగింపు అంగ రంగ వైభవంగా జరిగింది. మంగళ వాయిద్యాలు వెంటరాగా అమ్మవారిని సింధనూరు మార్గంలోని జమ్మివృక్షం వరకు వూరేగించారు. ఆబాల గోపాలం భక్తిశ్రద్ధలతో వూరేగింపును అనుసరించి జయ జయ ధ్వానాలు చేశారు. బాణసంచా కాల్చారు. జమ్మివృక్షానికి పూజలు జరిపారు. దాదాపు నాలుగు గంటల పాటు కొనసాగిన వూరేగింపు తిరిగి ఆలయానికి చేరుకుంది. రోజంతా ఆలయంలో విశేష పూజలు జరిగాయి. మధ్యాహ్నం, రాత్రి ఆలయ సమితి భక్తులకు అన్నసంతర్పణ జరిపింది. పార్లమెంటు సభ్యుడు కరడి సంగణ్ణ, శాసనసభ్యుడు శివరాజ్ తంగడగి, జడ్పీ సభ్యురాలు చెన్నుపాటి విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ సమితి అధ్యక్షుడు, పథాధికారులు పాల్గొన్నారు. వూరేగింపు ఉత్స వాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు, క్యాంపుల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# విజయవాడ ప్రాంతీయ వార్తలు

## స్వచ్ఛతే సేవ పురస్కారాలకు ఎంపిక

ఒంగోలు : గాంధీ జయంతిని పురస్కరించుకుని జిల్లాస్థాయి స్వచ్ఛతే సేవ పురస్కారాలను ప్రకటించారు. స్థానిక బచ్చల బాలయ్య కల్యాణ మండపంలో ఈ పురస్కారాలను అందజేస్తారు. జిల్లా పంచాయతీ విభాగం(ఓడీఎఫ్) కింద ఒంగోలు మండలం దేవరంపాడు, సింగరాయకొండ మండలం కనమళ్ల, కొమరోలు మండలం ముక్తాపురం గ్రామ పంచాయతీలను ఎంపిక చేశారు. దేవాదాయశాఖ కింద శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, మల్లవరం వెంకటేశ్వరస్వామి, నాగులుప్పలపాడు మండలం చేకూరపాడు వేణుగోపాలస్వామి దేవస్థానాలకుబీ పరిశ్రమల విభాగం కింద ఒంగోలు, మార్కాపురం, సింగరాయకొండ కేంద్రాలు ఒంగోలు ఆర్టీసీ డిపోకుబీ వైద్యవిభాగం కింద త్రిపురాంతకం, సింగరాయకొండ, సీఎస్‌పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకుబీ మహిళా, శిశు విభాగం కింద తాడివారిపల్లె కంభం-2, రేణంగివరం-1 అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిక చేశారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు ప్రారంభం



ఒంగోలు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు ఒంగోలు సెయింట్ జేవియర్స్ పాఠశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి బాలుర జట్లు, 12 జిల్లాల నుంచి బాలికల జట్లు హాజరయ్యాయి. ఇంటర్ బోర్డు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ వి.రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. తొలుత క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించి క్రీడాజ్యోతిని వెలిగించారు. ప్రారంభ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు, ఆర్ఐవో పి.మనోహర్‌బాబు, కార్యనిర్వాహక కార్యదర్శి కాకాని భాస్కరావు, ఆంధ్ర ఖోఖో సంఘం అధ్యక్షుడు టి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, కార్యదర్శి ఎం.సీతారామిరెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. టోర్నీలో భాగంగా తొలిరోజు నిర్వహించిన పోటీలు హోరాహోరీగా సాగాయి. వర్షం అంతరాయం కలిగించే సమయానికి బాలుర విభాగంలో మూడు, బాలికల విభాగంలో అయిదు మ్యాచ్‌లు నిర్వహించారు.

విజయనగరం పంజా వేటుకు..

బాలికల విభాగంలో జరిగిన మ్యాచ్‌ల్లో తొలిరోజే రెండు ఏకపక్ష విజయాలు నమోదయ్యాయి. కర్నూలు జట్టును విజయనగరం, శ్రీకాకుళం జట్టును చిత్తూరు జట్లు హడలెత్తించాయి. కర్నూలుపై విజయనగరం 13 - 0, శ్రీకాకుళంపై చిత్తూరు 6 - 0 పాయింట్లతో విజయాలు నమోదు చేశాయి. తూర్పుగోదావరి జిల్లా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో శ్రీకాకుళం జట్టు 9 - 6 పాయింట్లతోనూ, గుంటూరుపై ప్రకాశం 9 - 2 పాయింట్లతో గెలుపొందాయి. నెలూరు, క ృషా? జిల్లా బాలికల జట్ల మధ్య జరిగిన మ్యాచ్ 4 - 4 పాయింట్లతో డ్రాగా ముగిసింది.

బాలుర విభాగంలో హోరాహోరి

బాలుర విభాగంలో తొలిరోజు మూడు మ్యాచ్‌లు నిర్వహించారు. వీటిలో రెండు మ్యాచ్‌లు ఆద్యంతం హోరాహోరీగా సాగాయి. చివరి నిమిషం దాకా ఆయా జట్ల క్రీడాకారులు విజయం కోసం సర్వశక్తులూ ఒడ్డిపోరాడారు.

తూర్పు గోదావరి, ప్రకాశం జట్ల మధ్య సాగిన మ్యాచ్ ఆద్యంతం రోమాంచితంగా సాగింది. చివరకు ఈ మ్యాచ్‌లో ప్రకాశం జట్టు 10 - 9 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.

విశాఖపట్టణం, కడప జట్ల మధ్య మ్యాచ్ సైతం హోరాహోరీగా సాగింది. ఈ మ్యాచ్‌లో విశాఖ జట్టు 9 - 8 పాయింట్లతో గెలుపొందింది. శ్రీకాకుళం జట్టుపై నెల్లూరు 12 - 2 పాయింట్ల తేడాతో ఘన విజయం నమోదు చేసింది.

## ప్రాథమిక పాఠశాలలో గాంధీ విగ్రహావిష్కరణ

నాయుడుపేట : నాయుడు పట్టణం శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు ప్రాథమిక పాఠశాల ఆవరణలో గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్థానిక కౌన్సిలర్ మునుగోపి రూ.50వేల ఖర్చుతో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి వెంకటరత్నం మాట్లాడుతూ... నాడు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలతోనే నేడు మనం సంతోషంగా జీవనం సాగిస్తున్నావన్నారు. అందరూ గాంధీ సిద్ధాంతాలను అనుసరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఛైరపర్సన్ శోభారాణి, మాజీ మంత్రి పి.వెంకట రత్నం, మాజీ ఎంపీ సుబ్రమణ్యం, జడ్పీటీసీ సభ్యురాలు కన్నెమ్మ,తెదేపా జిల్లా నాయకులు రఘునాథరెడ్డి, ఎన్డీసీసీబీ డ్కెరెక్టర్ మాధవిరెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ విజయ్‌భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవిత్రోత్సవాలు

ఆళ్లగడ్డ : ఆలయ పవిత్రతకు, పూజల్లో జరిగిన తప్పులు, దోషాల నివారణకు, లోక శాంతికి, అపరిశుద్ధములను పరిశుద్ధం చేసేందుకు నిర్వహించే పవిత్రోత్సవాలు అహోబిలం లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎగువ అహోబిలంలో ఈ ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. లక్ష్మీ నృసింహ స్వామిని సుప్రభాత సేవతో మేల్కొల్పి నిత్యపూజలు చేశారు. జ్వాలా న ృసింహ స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను హోమ మండపం నందు కొలువుంచారు. ద్వారతోరణ పూజ చేసి మండల, కుంభ, అగ్ని ప్రతిష్ట చేశారు. వేదమంత్రోఛరేణల నడుమ హోమ మండపంలో అర్చకులు హోమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత స్వామి, అమ్మవార్లకు పవిత్రాలను సమర్పించారు. సాయంత్రం ప్రత్యేక అలంకరణలోని జ్వాలా న ృసింహ స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను పల్లకిపై కొలువుంచి గ్రామోత్సవం జరిపారు. రాత్రి నిత్యపూజలు చేసి హోమం జరిపి తీర్థప్రసాదాలను భక్తులకు అందించారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ఈఓ కామేశ్వరమ్మ, ప్రధానార్చకులు కిడాంబి వేణుగోపాలన్ పర్యవేక్షిస్తున్నారు.

## దివ్యాంగులకు చేయూతనివ్వడం అందరి బాధ్యత



కనిగిరి : దివ్యాంగులకు చేయూతనివ్వడం అనేది సమాజంలోని అందరి బాధ్యత అని ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన దివ్యాంగులకు పరికరణాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వైవీ మాట్లాడుతూ.. దివ్యాంగుల కోసం తనవంతుగా సేవలందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన నిధుల్లో అధికశాతం కనిగిరి నియోజకవర్గానికి కేటాయించినట్టు చెప్పారు. ఫ్లోరైడ్ నీటి నుంచి విముక్తి కలిగించేలా కృషిచేస్తున్నానన్నారు.

వైకాపా నియోజకవర్గ బాధ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ.. ఎంపీ వైవీ సహకారంతో దివ్యాంగులకు మూడు చక్రాల సెకిళ్లు, మోటారు సైకిళ్లు, వూత కర్రలు అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, హనుమంతునిపాడు, పామూరు జడ్పీటీసీ సభ్యులు పల్లాల నారపరెడ్డి, మెడబలిమి గురవయ్య, హను మంతునిపాడు, పీసీపల్లి ఎంపీపీలు గాయం బలరామిరెడ్డి, బత్తుల అంజయ్య, జడ్పీటీసీ మాజీ సభ్యుడు వై.ఎం.ప్రసాద్‌రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## బీసీల అభ్యున్నతికి కృషి అభినందనీయం

చీరాల : బీసీల అభ్యున్నతికి కృషి చేసేందుకు ట్రస్టును ఏర్పాటు చేసి, దాని ద్వారా పేదలు, విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయడం అభినందనీయమని వక్తలు అన్నారు. జాండ్రపేటలో ఏర్పాటు చేసిన బాలానందం ఛారిటబుల్ ట్రస్టును వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, నాయకులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కల్లుగీత సంఘం సమాఖ్య ఛైర్మన్ తాతా జయప్రకాష్‌నారాయణ, బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ రంగనాయకులు, శాలివాహన సంఘం సమాఖ్య ఛైర్మన్ నాగేంద్ర, వడ్డెర సంఘం సమాఖ్య ఛైర్మన్ మురళి, నాయీ బ్రాహ్మణ సమాఖ్య ఛైర్మన్ జి.నాగేశ్వరరావు, రజక సమాఖ్య ఛైర్మన్ నారాయణ, కృష్ణబలిజ సమాఖ్య ఛైర్మన్ సామ్రాజ్యమ్మ తదితరులు మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నారని అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధిని సాధించాలన్నారు. పేదలు, బీసీల కోసం సజ్జా వెంకటేశ్వరరావు ట్రస్టును ఏర్పాటు చేయటం అభినంద నీయమన్నారు.

కార్యక్రమంలో...

మాజీ మంత్రి పాలేటి రామారావు, ట్రస్ట్ ఛైర్మన్ సజ్జా వెంకటేశ్వరరావు, ఐఆర్ఎస్ హరిప్రసాదరావు, జడ్పీటీసీ సభ్యులు అరుణ, జ్యోతిర్మయి దేవాంగ సమితి, దేవల మను బ్రహ్మదేవాంగ సంక్షేమ సంఘం, జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులతోపాటు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విజేత

### ఆంధ్రా జట్టుకు నాయకుడిగా ఇమ్రాన్ ఎంపిక



నాయుడుపేట: నాయుడుపేట, కడపకు చెందిన షేక్ ఇమ్రాన్, షేక్ అబ్దుల్ రెహమాన్ రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతగా నిలిచారు. అండర్ 17 విభాగంలో గత నెల 26, 27, 28వ తేదీల్లో అనంతపురంలో అసోసియేషన్ నిర్వాహకులు జరిపిన రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో డబుల్స్ విభాగంలో విజేతలుగా నిలిచి మంత్రి కాల్వ శ్రీనివాసులు, ఇతర ప్రముఖుల చేతులమీదుగా బహుమతులను అందుకున్నారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో గత నెల 24, 25, 26వ తేదీల్లో జరిగిన రాష్ట్ర స్కూల్ గేమ్స్‌లో షటిల్ బ్యాట్మింటన్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు. నాయుడుపేట వేమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న షేక్ ఇమ్రాన్ సింగిల్స్ విభాగంలో రాష్ట్ర చాంపియన్‌గా నిలిచాడు.రాష్ట్రం నుంచి ఎంపికైన షటిల్ బ్మాడ్మింటన్ ఐదుమంది బ ృంద సభ్యుల జట్టు నాయకుడిగా ఎంపికయ్యాడు. నెల్లూరు జిల్లా శాప్ శిక్షణకు ఎంపికయ్యాడు. నాయుడుపేట, నెల్లూరుకు చెందిన షటిల్ క్రీడాకారులు, అసోసియేషన్ నాయకులు ఆదివారం షేక్ ఇమ్రాన్, అతని తండ్రి అప్సర్‌ను అభినందించారు. జిల్లా శాప్ కోచ్ సుధాకర్‌రెడ్డి, షేక్ ఇమ్రాన్ క్రీడల్లో పాల్గొనేలా చేసిన దాత, పారి శ్రామికవేత్త రాకేష్ చౌదరి, నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ముక్కాల ద్వారకానాథ్, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## వైభవం... పార్వేట ఉత్సవం

చీరాల : దసరాను పురస్కరించుకుని క్షీరపురిలో నిర్వహించిన పార్వేట ఉత్సవం వ్కెభవంగా జరిగింది. స్థానికులతోపాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి స్వామివార్లను దర్శించుకుని తరించారు. ఏటా దశరా సందర్భంగా పరిసరాలలో నిర్వహించే పార్వేట ఉత్సవానికి ఎంతో పేరుంది. ఎన్నో దశాబ్దాలుగా జరుగుతున్న ఈ ఉత్సవంలో చీరాలలోని అన్ని ప్రాంతాల నుంచి స్వామివార్లు విచ్చేసి ఒకే చోట కొలువుదీరుతారు. ఈ ఏడాది పార్వేట ఉత్సవాన్ని శనివారం ఎన్ఆర్‌పీఎం పాఠశాల మైదానంలో నిర్వహించారు.

పురపాలక సంఘం ఆధ్వర్యంలో దీనికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివార్ల దర్శనానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలి రావడంతో మైదానం కిటకిటలాడింది.

కమిషనర్ శ్రీనివాసరావు అక్కడే ఉండి భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. పురపాలక సంఘం ఛైర్మన్ ఎం.రమేష్‌బాబు దంపతులు స్వామివార్లను దర్శించుకున్నారు. డీఎస్పీ డాక్టర్ ప్రేమ్‌కాజల్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. స్వఛ్ఛేద సంస్థల ప్రతినిధులు సేవాకార్యక్రమాలు నిర్వహించారు.

## రాజీవ్ గృహకల్ప అభివృద్ధికి కృషి

### - రూ. కోటితో అభివృద్ధి పనులు - మంత్రి నారాయణ



నెల్లూరు : నెల్లూరు నగరంలోని ఇరుకళల పరమేశ్వరి గుడి వద్ద నిర్మించిన రాజీవ్ గృహకల్ప సముదాయం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఆ గృహకల్ప సముదాయానికి రూ. 50 లక్షలతో ప్రహరిగోడ, రూ. 30 లక్షలతో పార్కు అబి . వృద్ధి, మరో రూ. 20 లక్షలతో స్కూల్ భవనం ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. రాజీవ్ గృహకల్ప సముదాయాన్ని పరిశీలించారు. గతంలో మంజూరు చేసిన సీసీ రోడ్ల పనిని సకాలంలో పూర్తిచేసినందుకు ఆయన అధికారులను అభినందించారు. స్థానికులతోనూ మాట్లాడారు. వారి సమస్యలను మంత్రికి తెలిపారు. అగ్రిమెంటులో పొందుపరచిన అంశాలను తప్పకుండా నెరవేరుస్తామని ఆయన స్థానికులకు హామీ ఇచ్చారు. వీధి దీపాలు వెలిగేలా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు. గ ృహ సముదాయాల్లో ఇళ్లు పొందిన వారిలో ఎవరెవరు ఎంతెంత ఇప్పటి వరకు బ్యాంకులకు జమ చేశారు.. వడ్డీ ఎంత చెల్లించారు.. తదితర పూర్తి వివరాలు సేకరించాలని ఆయన జేసీ ఇంతియాజ్‌ను కోరారు. అందరికి ఇల్లు పథకం కింద 33 వేల ఇళ్లు మంజూరు చేశామని, అవసరమైతే మరో 15 వేల ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. రాజీవ్ స్వగ ృహ సముదాయంలో రూ.20 లక్షలతో స్కూల్ భవనాన్ని ఏర్పాటు చేసి చదువుకున్న పొదుపు మహిళలకు అందజేస్తామని, వారికి నారాయణ గ్రూపులో శిక్షణ ఇచ్చి పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని కాలనీలలో వసతుల ఏర్పాటుకు విడతలవారీగా పక్కా ప్రణాళికతో అభివ ృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కొత్తగా మంజూరైన కాలనీలలో వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసి, పొదుపు మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ ఇంతియాజ్, కమిషనర్ ఢిల్లీరావు, ఆర్డీవో హరిత తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవికి ఘన నివాళి

బిట్రగుంట : బోగోలు మండలంలోని జువ్వలదిన్నెలోని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవనంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా జరిగాయి. స్మారకభవన వ్యవస్థాపకులు మాదాల గోపాలయ్య పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములుకు తగిన రీతిలో రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని కోరారు. అనంతరం గ్రామంలో పొట్టిశ్రీరాములు చిత్రపటాన్ని చేతపట్టి వూరేగింపు నిర్వహించారు. ఆయన త్యాగాలను చాటి చెబుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్యవ్కెశ్య సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల శేషయ్యగుప్తా, రాష్ట్ర కార్యదర్శి తిరివీధి ప్రకాశరావు, జువ్వలదిన్నె మాజీ సర్పంచి మేకల కొండయ్య,సుధాకర్‌రావు, పొట్టిశ్రీరాములు అభిమానులు గుర్రం రాజారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

బండి ఆత్మకూరు : మొక్కలు అధికంగా నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అటవీ క్షేత్రాధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. వనం మనం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

ఆయన మాట్లాడుతూ చెట్టు ఎక్కువగా ఉండటం వల్ల సకాలంలో వర్షాలు కురుస్తాయని, మంచి వాతావరణాన్ని ప్రసాదిస్తాయన్నారు. అప్పుడే ప్రతి ఒక్కరు ఆరోగ్యకరంగా ఉంటారని వివరించారు. అనంతరం అటవీ సిబ్బంది, వ్కెద్య సిబ్బంది కలిసి సుమారు వంద మొక్కలకు పైగా నాటి నీరు పోశారు.

## పేదరిక రహిత సమాజమే ధ్యేయం

ఒంగోలు : పేదరికం లేని సమాజాన్ని నిర్మించటమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీశాఖా మంత్రి సిద్దా రాఘవరావు అన్నారు. ఒంగోలులోని బచ్చల బాలయ్య కల్యాణ మండపంలో ప్రధానమంత్రి, చంద్రన్న బీమా యోజన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కార్మికులకు భద్రత కల్పించాలన్న ఉద్దేశ్యంతో చంద్రన్న బీమాలో ఈ ఏడాది మార్పులు చేయటం జరిగిందన్నారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వినయ్‌చంద్, ఒంగోలు, కొండపి ఎమ్మెల్యేలు దామచర్ల జనార్థన్, వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్సీ బలరామ కృష్ణమూర్తి పాల్గొన్నారు. అనంతరం స్వఛతే సేవ కింద జిల్లా స్థాయి పురస్కారాలను ప్రదానం చేశారు.

## గ్రానైట్ నిల్వల గుర్తింపునకు తవ్వకాలు

మస్తీపూర్ : మండలంలోని మస్తీపూర్ సమీపంలోని గుట్టలో గ్రానైట్ రాళ్ల నిల్వలు ఉన్నాయని భూగర్భ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో త్వవకాలు చేస్తున్నట్లు స్థానిక కంపెనీ సిబ్బంది తెలిపారు. గ్రానైట్ ఎంతో లోపల ఉంది ..ఎంత విస్తీర?ంలో ఉంది, తీయడం ద్వారా ఖర్చు ఎంత వస్తుంది..అనే విషయాలను నివేదిక రూపంలో ఆశాఖకు అందజేస్తామని స్థానిక అధికారులు తెలిపారు. బోరును 300 నుంచి 400 మీటర్లు వేస్తున్నట్లు చెప్పారు. అక్కడ లభ్యమైన గ్రానైట్‌ను కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పరిశోధన కేంద్రాలకు పంపిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయంపై సర్పంచి చిన్నవెంకటన్న మాట్లాడుతూ.. గుట్ట పరిసరాల ప్రాంతాల్లో నాలుగు కిలోమీటర్ల వరకు గ్రానైట్ ఉన్నట్లు ప్రాథమిక అంచనాకు అధికారులు వచ్చినట్లు పేర్కొన్నారు.

# విజయభాను
## సంపాదకీయం
### అనిశ్చితంగా ఆర్థికస్థితి

మూడేండ్లుగా నిద్రపోయిన ఎన్డీయే ప్రభుత్వం రెండేండ్లలో ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచడం అసాధ్యమని సిన్హా అంటున్నారు. బీజేపీ పెద్దలు చెబుతున్నట్టు రెండేండ్లలో ఆర్థిక పరిస్థితిని చక్కబరుచడం సాధ్యమని ప్రధాని మోదీ భావిస్తున్నట్టయితే, అదేదో చేసి చూపించవలసిందే. సిన్హా మాటలు కాదు, మోదీ ప్రభుత్వ చేతలు ఎట్లా ఉంటాయనేది ప్రజలు గమనిస్తుంటారు. దేశ ఆర్థిక పరిస్థితి అనిశ్చితంగా మారిందనేది అందరికీ తెలిసిందే. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెద్దలు ఇంతకాలం సర్దిచెబుతూ వస్తున్నారు. ప్రతిపక్షాల విమర్శలను కొట్టిపడేస్తున్నారు. కానీ బీజేపీ సీనియర్ నాయకుడు యశ్వంత్ సిన్హా ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేదని తేల్చిచెప్పడంతో తాజా చర్చ మొదలైంది. బీజేపీ పెద్దలకు యశ్వంత్ సిన్హా విమర్శను తిప్పికొట్టడమో లేక ఆమోదించడమో ఏదో ఒకటి చేయక తప్పని పరిస్థితి ఏర్పడ్డది. యశ్వంత్ సిన్హాకు కేంద్ర ఆర్థిక మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉన్నది. ఆయన ప్రధాని మోదీ విధానాల ఫలితంగా దేశ ఆర్థిక పరిస్థితి ఎంతగా దిగజారిపోయిందో ఇటీవలే ఒక ఆంగ్ల పత్రికకు రాసిన వ్యాసంలో వివరించారు. యశ్వంత్ సిన్హా తన విమర్శలను కేంద్ర ఆర్థిక మంత్రి జైట్లీపై ఎక్కుపెట్టినప్పటికీ, ప్రధాని మోదీ నాయకత్వ వైఫల్యాలను ఎత్తి చూపారనేది స్పష్టం. యశ్వంత్ సిన్హా ఏదో అస్పష్టమైన, రాజకీయ విద్వేషంతో కూడిన విమర్శలు చేయలేదు. అం శాలవారీగా ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉన్నదో వివరించారు. మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక పెద్ద అనుకూల పరిణామం జరిగింది. అంతర్జాతీయ స్థాయిలో ముడి చమురు ధరలు భారీ గా తగ్గిపోయాయి. దీనివల్ల లక్షల కోట్ల రూపాయల మేర మిగులు ఏర్పడ్డది. కానీ ఈ పరిస్థితి ని అనుకూలంగా ఉపయోగించుకోవడంలో ఆర్థికమంత్రి విఫలమయ్యారనేది యశ్వంత్ చేసిన విమర్శ. యశ్వంత్ సిన్హా స్థాయి నాయకుడు చేసిన విమర్శలకు ప్రధాని మోదీ నుంచి కాకున్నా, కేంద్ర ఆర్థికమంత్రి జైట్లీ నుంచి సవివరమైన సమాధానం రావలసింది. కానీ జైట్లీ మౌనం వహించగా, ఆర్థిక పరిస్థితితో సంబంధంలేని హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రైల్వేశాఖ మంత్రి పీయూష్ గోయల్ బదులిచ్చారు. బీజేపీ నేతలు ఇచ్చిన సమాధానం కూడా బలహీనంగా ఉంది. దేశ ఆర్థిక దుస్థితిపై సిన్హా చేసిన ఆరోపణలు నిర్దిష్టంగా ఉన్నాయి. రెండేండ్లలోనే అత్యంత కనిష్ట స్థాయికి ప్రైవేటు పెట్టుబడులు తగ్గాయనీ, పారిశ్రామిక ఉత్పత్తి కుప్పకూలిందనీ, వ్యవసాయరంగం సంక్షోభంలో ఉన్నదని, నిర్మాణ రం గం దిగజారిపోయిందని, సేవారంగం కూడా చక్క గా లేదని సిన్హా వివరించారు. ఎగుమతులు తగ్గాయని కూడా ఆయన వెల్లడించారు. ప్రభుత్వం గణించే విధానాన్ని మార్చి 5.7 శాతం వృద్ధి రేటు అంటున్నదనీ, కానీ నిజానికి 3.7 శాతం లేదా ఇం కా తక్కువ ఉన్నదని సిన్హా బయట పెట్టారు. కేం ద్రం పెద్ద నోట్లను రద్దు చేయడం, జీఎస్టీ ప్రవేశ పెట్టడంలో వ్యవహరించిన విధానం ప్రతికూల పరిస్థితిని ఇచ్చిందని కూడా ఆయన ఆరోపిస్తున్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, పీయూష్ గోయ ల్ సిన్హా చేసిన ఆరోపణలను తిప్పికొట్టలేక పోయా రు. సిన్హా ఆరోపణలలో పస లేకపోతే అందుకు సం బంధించిన గణాంకాలతో తిప్పికొట్టవచ్చు. మోదీ నాయకత్వంలో దేశం అతివేగంగా అభివృద్ధి చెందుతున్నదనీ, జీఎస్టీ అసాధారణ సంస్కరణ అనీ, ఈ విషయాన్ని ప్రపంచమంతా అంగీకరిస్తుందనీ, అం తర్జాతీయ రంగంలో భారత దేశ విశ్వసనీయత స్థిరపడ్డదని వారు అంటున్నారు. ప్రపంచ ఆర్థిక సంక్షోభంలో భాగంగానే దేశ అర్థిక మందగమనం ఉంద ని సమర్థించుకుంటున్నారు. బీజేపీ ఇప్పటికే ప్రముఖ ఆర్థికవేత్తల నుంచి విమర్శలను ఎదుర్కొంటున్నది. బీజేపీ నాయకత్వం ఇప్పటికే పార్టీ శ్రేణుల నుంచి, రాష్ట్ర స్థాయి నాయకుల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్టు ఆ పార్టీ వర్గాలే లోపాయికారిగా చెబుతున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదేలు కావ డం, ఆర్థిక అనిశ్చితి పార్టీని అప్రతిష్ఠ పాలు చేస్తున్నదనే ఆందోళన క్షేత్ర స్థాయి నాయకులలో బలంగా వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశం గత సోమవారం జరిగింది. ఆర్థిక సంక్షోభం ఎక్కువ కాలం ఉండదనీ, 2019 నాటికి అంతా చక్కబడుతుందని పార్టీ నాయకత్వం చెబుతున్నది. కానీ ఈ కార్యవర్గ సమావేశం జరిగిన రెండు రోజుల కే బీజేపీ సీనియర్ నాయకుడైన యశ్వంత్ సిన్హా నుంచి దాడి ఎదురుకావడం నాయకత్వాన్ని కలవరపెడుతున్నది. యశ్వంత్ సిన్హా అసంతృప్త నేత అనీ, అద్వానీ వర్గానికి చెందిన వారని కేంద్ర ప్రభుత్వ సన్నిహితులు ప్రచారం చేస్తున్నారు. కానీ యశ్వంత్ సిన్హా చేసిన విమర్శలు తప్పని మాత్రం గణాంకాలతో తిప్పికొట్టలేకపోతున్నారు.

## ప్రధాని మోదీపై ప్రకాశ్‌రాజ్ తీవ్ర వ్యాఖ్యలు



బెంగళూరు: ప్రధాని నరేంద్ర మోదీపై ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మోదీ తనకంటే పెద్ద నటుడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. జర్నలిస్ట్ గౌరి లంకేశ్ హత్యపై ప్రధాని మోదీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. తనను అనుకరించాలని అభిమానులకు నటుడు చెప్పినట్టుగా మోదీ మౌనం ఉందని పేర్కొన్నారు.

దీన్నిబట్టే ఆయన తన కంటే పెద్ద నటుడన్న సంగతి అర్థమవుతోందని అన్నారు. వామపక్ష విద్యార్థి సంఘం డీవైఎఫ్ఐ 11వ రాష్ట్ర సమావేశంలో ఆదివారం ఆయన ప్రారంభోపన్యాసం చేశారు.

గౌరి లంకేశ్‌ను హత్యచేసిన వారిని పట్టుకోవచ్చు, పట్టుకోలేకపోవచ్చు. కానీ సోషల్ మీడియాలో చాలా మంది సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వారంతా ఎవరో, వారి సిద్ధాంతం ఏమిటో మనకు తెలుసు. వీరిలో కొంత మందిని నరేంద్ర మోదీ ఫాలో కావడం నన్ను కలవరపెడుతోంది. మోదీ మౌనం ఆందోళన కలిగిస్తోంది. తన మద్దతుదారులు చేసిన దారుణాన్ని సమర్థించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్టుగా కనబడుతోందని ప్రకాశ్‌రాజ్ అన్నారు. ఇటువంటి దారుణాలపై ప్రధాని మోదీ మౌనం కొనసాగిస్తే తన ఐదు జాతీయ అవార్డులను తిరిగి ఇచ్చేందుకు వెనుకాడబోనని ఆయన ప్రకటించారు.

బెంగళూరులోని తన నివాసంలో గౌరి లంకేశ్‌ను సెప్టెంబర్ 5న ఇద్దరు దుండగులు కాల్చి చంపారు. గౌరి లంకేశ్ హత్యను ఖండిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు జరుగుతున్నాయి.


## సంక్షోభంలో అతిపెద్ద ఎయిర్‌లైన్స్, విమానాలన్నీ రద్దు

లండన్ : యూకేలో అతిపెద్ద ఎయిర్‌లైన్ సంస్థ మోనార్క్ సంక్షోభంలో కూరుకుపోయింది. సోమవారం నుంచి మోనార్క్ ఎయిర్‌లైన్స్ తన సేవలను నిలిపివేసింది. 3 లక్షల బుకింగ్స్‌ను కూడా ఈ ఎయిర్‌లైన్స్ రద్దు చేసింది. దీంతో విదేశాల్లో ఉన్న మోనార్క్ విమాన ప్రయాణికులు ఇరకాటంలో పడిపోయారు. విదేశాల్లో చిక్కుకుపోయిన లక్షకు పైగా మోనార్క్ ప్రయాణికులను జాగ్రత్తగా తిరిగి స్వదేశానికి తీసుకురావాలని సివిల్ ఏవియేషన్ అథారిటీ(సీఏఏ)ని బ్రిటీష్ ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు వారిని వెనక్కి తీసుకురావడానికి సీఏఏ 30కి పైగా ఎయిర్‌క్రాఫ్ట్‌లను సిద్ధం చేసింది. మోనార్క్ విమానాలను, హాలిడేస్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించడం విచారకరమంటూ మోనార్క్ ట్విట్టర్ తన ద్వారా తన సేవల నిలిపివేతను ప్రకటించింది. మోనార్క్ ప్రయాణికులు విమానాశ్రయాలకు వెళ్లాల్సినవసరం లేదని, అక్కడ విమానాలు లేవంటూ పేర్కొంది. మోనార్క్ తీసుకున్న ఈ నిర్ణయం తన కష్టమర్లపై, ఉద్యోగులపై తీవ్ర ప్రభావం చూపుతుందని సీఏఏ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆండ్రూ హైన్స్ చెప్పారు. యూరోపియన్



ఎయిర్‌లైన్స్‌తో తీవ్రకరమైన పోటీ, డ్రైవింగ్ కన్సాలిడేషన్ వంటి పలు కారణాలచే మోనార్క్ సేవలు స్తంభించిపోయాయి. మోనార్క్ తీసుకున్న ఈ నిర్ణయంపై సోషల్ మీడియా యూజర్లు సైతం విరుచుకు పడుతున్నారు. మోనార్క్‌కు ఆర్థికపరమైన సమస్యలు విపరీతంగా పెరిగిపోయాయని మోనార్క్ దివాలాపై నియమింపబడ్డ అకౌంటింగ్ సంస్థ కేపీఎంజీ చెప్పింది.

## నవాజ్ షరీఫ్‌కు మరిన్ని చిక్కులు



ఇస్లామాబాద్ : పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి నవాజ్ షరీఫ్ మరిన్ని చిక్కుల్లో పడ్డారు. అవినీతి నిరోధక కోర్టు కొరడా ఝుళిపించింది. ఆయన ఇద్దరు కుమారులు, కుమార్తె, అల్లుడిపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారంట్ జారీ చేసింది. సోమవారం వీరంతా కోర్టుకు హాజరుకానందుకు ఈ చర్య తీసుకుంది. లండన్ ఫ్లాట్స్, అల్ అజిజియా స్టీల్ మిల్స్, ఆఫ్‌షోర్ కంపెనీలకు సంబంధించిన కేసులో సోమవారం విచారణ జరిగింది. ఇస్లామాబాద్‌లోని అకౌంటబిలిటీ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ముహమ్మద్ బషీర్ విచారణ జరిపారు. నవాజ్ షరీఫ్ ఈ విచారణకు హాజరయ్యారు. కానీ ఆయన కుమారులు హసన్ నవాజ్, హుస్సేన్ నవాజ్, కుమార్తె మరియం నవాజ్ షరీఫ్, అల్లుడు కెప్టెన్ (రిటైర్డ్) సఫ్దర్ కోర్టుకు హాజరుకాలేదు.

ఈ నలుగురు విదేశాల్లో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. దీంతో బెయిలబుల్ వారంట్లను అమలు చేయడానికి అవకాశం లేదు. దీంతో వీరి అరెస్టుకోసం నాన్ బెయిలబుల్ వారంట్లను జారీ చేశారు. తదుపరి విచారణ ఈ నెల 9న జరుగుతుంది. ఆరోజు నవాజ్ షరీఫ్‌తో సహా అందరిపైనా నేరారోపణలు నమోదు చేస్తారు.

## బురఖా ధరిస్తే రూ.11,000 జరిమానా

వియెన్నా : ఆస్ట్రియాలో ముఖాన్ని పూర్తిగా కప్పుకునే వస్త్రాలను ధరించడంపై నిషేధం అమల్లోకి వచ్చింది. ఇస్లాం సంప్రదాయం ప్రకారం బురఖా ధరించడం కూడా శిక్షార్హమే. ఆసుపత్రుల బయట సర్జికల్ మాస్క్‌లు, బహిరంగంగా పార్టీ మాస్క్‌లు వంటివాటిని ధరించడంపై కూడా నిషేధం ఆదివారం నుంచి అమల్లోకి వచ్చింది. అతి సంప్రదాయ ముస్లిం మహిళలు ధరించే బురఖాపై నిషేధం విధించేందుకే ఈ చట్టాన్ని ఆమోదించినట్లు కొందరు చెప్తున్నారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించినవారికి 150 యూరోలు (సుమారు రూ.11,770) జరిమానా విధించవచ్చు. ప్రజలు తమ ముఖాలను చూపించేందుకు నిరాకరిస్తే, వారిపై బల ప్రయోగం చేయడానికి కూడా పోలీసులకు అధికారం ఉంది. ఫ్రాన్స్, బెల్జియంలలో కూడా ఇటువంటి చట్టాలు అమలవుతున్నాయి. జర్మనీలో కూడా ఇదే తరహాలో చట్టాలను ఆమోదించాలని నేషనలిస్ట్ ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ పార్టీ డిమాండ్ చేస్తోంది.

## కవి సమయం
### సజ్జన సాంగత్యం

గంగానది జన్మంతర పాపమును
చంద్రుడు శారీరక, మానసిక తాపమును
కల్పవృక్షం దారిద్రమును
తీర్థక్షేత్ర దర్శనం మానసిక క్లేశమును
హరించి పవిత్రతలను చేకూర్చగా
సత్పురుష సాంగత్యం
పాప, దైన్య,తాపములను
సమూలంగా హరించివేయును
దర్శించినంతనే ఫలితమును
ఒనరించును సాధు సమాగమం
దుస్సాంగత్యం అగ్నితో సమానం
సత్సాంగత్యం నీరు వంటిది

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ ఫోన్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : అశ్వీయుజ ; తిథి : త్రయోదశి రా.12.57; శతభిషం రా.9.05; తె.వ.3.37 ల 5.15

మంగళవారం 03-10-2017

**మేషం** : విద్యార్థులకు కోపం తారాస్థాయికి చేకూరుతుంది. కంట్రోల్ చేసుకోవడం వల్ల బంధు మిత్రులతో గుర్తింపు లభించగలదు. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటారు. వాహనం నడుపుటలో మెలకువ అవసరం.

**వృషభం** : ప్రముఖులు, సన్నిహితుల కలయిక సాధ్యంకాదు. నిరుద్యోగయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఆత్మీయులకు విలువైన బహుమతులు అందిస్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు.

**మిథునం** : అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింటు వ్యాపారస్తుల శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. గతంలో విడిపోయిన భార్యాభర్తలు తిరిగీ కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం.

**కర్కాటకం** : మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. ఉద్యోగం చేయు స్త్రీలకు దూరప్రాంతాలకు బదిలీలు అవుతాయి. శస్త్ర చికిత్స చేయునప్పుడు వైద్యులకు ఏకాగ్రత అవసరం. కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది.

**సింహం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాల గూర్చి తగాదాలు రావచ్చు. ప్రముఖుల ద్వారా ఉద్యోగస్తులు కొత్త పనులు చేపడతారు. కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది.

**కన్య** : నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు, నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. బంధుమిత్రులతో కీలకమైన విషయాలు చర్చలు జరుపుతారు. ఖర్చులు ప్రయోజనకరం.

**తుల** :కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారులకు మందకొడిగా ఉంటుంది. పారిశ్రామిక, కార్మిక సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు.

**వృశ్చికం** : ఉత్తర ప్రత్యుత్తరాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారులకు ఆశించినంతగా పురోభివృద్ధి ఉండదు. ఉద్యోగస్తులు పదోన్నతి కోసం చేసే యత్నాలు కొంతవరకు సఫలం అవుతాయి. ప్రయాణాలు, ఇతర కార్యక్రమాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలకై చేయు ప్రయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి.

**ధనుస్సు** : స్త్రీలకు అలం కరణలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. ఉద్యోగస్తులు తోటివారి నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఒక ముఖ్య విషయమై న్యాయసలహా పొందవలసి వస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి శుభదాయకం. ప్రైవేటు సంస్థల్లోని వారికి ఊహించని మార్పులు సంభవిస్తాయి. ప్రేమికులు శుభవార్తలు వింటారు.

**మకరం** :గృహంలో మార్పులు, చేర్పులకై చేయు ప్రయత్నాలు వాయిదా పడతాయి. కుటుంబీకుల ఆరోగ్యంలో శ్రద్ధ వహిస్తారు. ఒక విషయంలో మీ జీవిత భాగస్వామి సలహా పాటించటంవల్ల కలసి రాగలదు. ఉపాధి పథకాల దిశగా నిరుద్యోగుల ఆలోచనలు ఉంటాయి. విదేశీయాన యత్నా లలో ఆటంకాలు తొలగిపోగలవు. పరోపకారానికి పోయి సమస్యలు తెచ్చు కోకండి.

**కుంభం** :ఉద్యోగస్తులు అధికారులతో ఏకీభవించలేరు. ఏజెంట్లకు, బ్రోకర్లకు పురోభివృద్ధి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో ప్రతికూలతలు, చికాకులు ఎదురవుతాయి. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లోని వారి శ్రమకు తగిన ప్రతిఫలం కానరాదు.పెద్దల ఆశీస్సులు మీకు మెండుగా లభిస్తాయి. ఇది సుఖపడే మార్గం అని రెడీమేడ్‌గా ఎక్కడా ఉండదు. మన మనస్సును బట్టి... మనలను బట్టి వుంటుంది.

**మీనం** : మిత్రుల నుండి ఒక ముఖ్య సమాచారం అందుకుంటారు. విద్యార్థినులు పట్టుదలతో శ్రమించిన సత్ఫలితాలు సాధించగలరు. క్రయవిక్రయాలు సామాన్యం. కొత్త కొత్త వ్యాపార రంగాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు, నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి.

## స్థల పురాణం



అర్జునునితో మల్లయుద్ధము చేసిన ఈశ్వరుడు కావున మల్ల ఈశ్వరుడు మల్లేశ్వరుడైనాడని, మల్లికాసుమాలచే పూజించబడటం వలన మల్లిఈశ్వరుడు మల్లీశ్వరుడైనాడని ఒక ఐతిహ్యం. మహిషా సురమర్దినిగా ఇందకీలాద్రిపై నున్న కనకదుర్గ అష్ట బాహువులతో వివిధ ఆయుధ ధారిణియై మనకు దర్శనమిస్తోంది. దీనికి ఆధారంగా దేవీభాగవతంలో ఒక కథ కన్పిస్తోంది. శుంభ నిశుంభులను రాక్షసులు శివుని మెప్పించి పురుషుని వలన మరణం లేకుండా వరం పొందుతారు. ఆ వర గర్వంతో దేవతలను యజ్ఞ హవిస్సులను సైతం హరించసాగారు. దేవతలు వెళ్లి శివునితో మొరపెట్టుకున్నారు . శివుని అర్థభాగమైన గౌరి తన శరీరమునుండి ఒక స్త్రీమూర్తిని అవతరింపజేసింది ఆమె పేరు కౌశిక. ఆమె సౌందర్యా నికి మోహితులై తమను పెళ్లి చేసుకోవలసిందిగా కౌశిక వద్దకు రాయబారం పంపించారు శుంభ నిశుంభులు. యుద్ధంలో తనను ఓడించిన వారినే వివాహం చేసుకుంటానన్నది కౌశిక. ఆ యుద్ధంలో రాక్షస సేనానాయకులైన ధూమ్రలోచనుడు, చండముండులను సంహ రించి, ఉగ్రరూపిణియై ప్రచండదుర్గగా శుంభనిశుం భులను సైతం మట్టుపెట్టింది తల్లి.

ఇంద్రకీలాద్రిపై వెలసిన ఆ ఉగ్రరూపిణిని దర్శించడానికి దేవతలు కూడ భయపడుతుంటే ఆదిశంకరులు శ్రీ చక్ర స్థాపన చేసి ఆమెలోని రౌద్రకళలనన్నింటిని వేరొకమూర్తిలోకి ఆవాహన చేసి శాంత మూర్తిగా మార్చి మల్లేశ్వరునితో శాంతి కళ్యాణం జరిపించారని ఆనాటి నుండి ఆమె కనకదుర్గయై భక్తులను కాపాడుతోందని స్థల పురాణం చెబుతోంది.

**ఆలయ ప్రత్యేకత** : ఇంద్ర కీలాద్రిపై వెలసిన కనకదుర్గ స్వయంభువు. ఈమె అష్టభుజాలు కలిగి,శంఖ చక్ర గదా ఖడ్గ పాశ ఖిండి వార త్రిశూలాది ఆయుధాలను ధరించి అభయహస్తంతో మహిషాసుర మర్ధనిగా మనకు దర్శనమిస్తోంది. ఈవిడ మహిషాసుమర్దని అయితే దుర్గమ్మ ఎక్కడ అని వెతుకులాడే భక్తకోటికి మన పూర్వీకులు ఒక నమ్మకాన్ని ప్రచారం చేశారు. ఇంద్రకీలాద్రి పైనే గుహల్లో ఎక్కడో కనకదుర్గాదేవి మూర్తి ఉందని, ఆమెను నిత్యం యోగులు ఋషులు యక్షులు కిన్నెరులు దేవతలు సేవించుకుంటూ ఉంటారని మహిషా సురమర్థని ప్రథమ ద్వారం కాగా రెండవద్వారం వద్ద చింతా మణి దుర్గాదేవి దర్శనం లభిస్తుందని చెబుతున్నారు.

ఈ విధమైన వాదనే వేదాద్రి యోగానందనరసింహస్వామి విషయం లోను విన్పిస్తోంది. స్వామివారు గుహలో ఉన్నారని నేను వెళ్లి వచ్చా మని వయోవృద్ధులై మరణించబోతూ నాతో చెప్పిన వాళ్లున్నారు. మరికొన్ని ప్రముఖ దేవాలయాల్లో కూడ ఇటువంటి వాదనలు విన్నాము. వీటిని స్థూలంగా విశ్లేషిస్తే మంత్రద్రష్టలు ఉపాసనాపరులైన మనపూర్వీకులు అనేక వేరువేరు కారణాల వలన మూలమూర్తులను మరుగుపరచి ప్రతిష్ఠామూర్తులలో మూలరూపశక్తులను ఆవాహన చేసి మనకందించారేమో ననిపిస్తోంది. ఇది విషయాంతరము... చర్చనీయార్హము. సింహ వాహనారూఢయైన మహిషాసురమర్ధనిగా కనకదుర్గమ్మ కొలువు తీరివుంది. ఆమెకు ఎడమ వైపు శ్రీచక్రం ఫ్రతిష్టించబడింది. ధుర్గామల్లేశ్వర స్వామి వార్లకు జరిగే పూజలన్నీ ఈ శ్రీచక్రానికే జరుగుతాయి. ప్రక్కనే గణపతి విగ్రహం దర్శనమిస్తుంది. విజయవాడ శక్తి ప్రధానక్షేత్రమైప్పటికి ఇచ్చట శాక్తేయ విధానంలో ఆరాధన జరగటం లేదు. ఇది ఇక్కడి ప్రత్యేకత. మహిషాసురుడనే రాక్షసుని సంహరించిన ఆదిశక్తి మహిషాసుర మర్ధనియైంది.ఆ కథ ఇలా ఉంది. దితి రాక్షసుల తల్లి. తనసంతా నాన్నిఇంద్రుడు మట్టుపెడుతుండటంతో ఇంద్రుని చంపగలిగిన కుమారుని కోసం సుపార్శ్వుడనే ముని ఆశ్రమం ప్రక్కగా దితి ఘోరతపస్సు

## సంకీర్తన



ప్రారంభించింది. ఆమె తపస్సువేడికి కోపగించిన సుపార్శ్వుడు నీకు మహిషుడు పుడతాడని శపించాడు. ఆమెకు ప్రత్యక్షమైన బ్రహ్మ సైతం ముఖము మహిషమై మిగిలిన శరీరం నరరూపంతుండే కుమారుణ్ణి ప్రసాదించాడు. మహి షుడు తపస్సు చేసి శివుని మెప్పించి మరణం లేకుండా వరాన్ని కోరాడు. పుట్టిన వానికి మరణం తప్పదు అన్నాడు శివుడు. అయితే మగ వానితో మరణం లేనట్లు వరం పొందాడు మహిషుడు. మహిషుని ఆగ డాలను భరించలేని దేవతా గణం తమ నారీ తేజాల నన్నింటిని ఒక్క చోట చేర్చి ప్రార్థించారు.

ఆ తేజస్సు నుండి ప్రచండ శక్తి ఆవిర్భవించి మహిషాసురుని మట్టుపెట్టి మహిషా సురమర్ధ నియై పూజలందు కుంటోంది. ఇది ఒక స్థలపురాణం.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# వైఎస్ఆర్ కుటుంబంలోకి 70 లక్షల కుటుంబాలు

## కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాధరెడ్డి



ముత్యాలరెడ్డిపల్లి : వైఎస్ఆర్ కుటుంబంలోకి 70 లక్షల కుటుంబాలు చేరాయని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాధ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ముత్యాలరెడ్డిపల్లి కూడలిలోని సీఎంఆర్ గార్డెన్స్‌లో వైఎస్ఆర్ కుంటుంబంపై జిల్లాలోని ఎమ్మెల్యేలు నియోజవర్గ బాధ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్ని నియోజకవర్గాల్లో ఎంత మంది వైఎస్ఆర్ కుటుంబంలో చేరారో పరిశీలించడానికి వచ్చామన్నారు. వైఎస్ఆర్ కుటుంబంలో భాగంగా ఇంటింటికి వైకాపా నాయకులు వెళ్లి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టనున్న నవరత్నాలు పథకం గురించి వివరించాలన్నారు. ఈ పథకం పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కుటుంబం గురించి ప్రజలకు వివరించి, వారిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, ప్రజలను తన మోసపూరిత మాటలతో మాయ చేస్తున్నాడని విమర్శించారు. రైతుల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని చెప్పినా.. అది నేటికీ నెరవేర్చలేదన్నారు. రైతుల బంగారాన్ని బ్యాంకుల నుంచి మూడు నెలల్లో విడిపిస్తామని చెప్పి ఆ తర్వాత పట్టించు కోలేదన్నారు. చంద్రబాబు అబద్ధాలపుట్ట అని విమర్శించారు. ఆయన్ను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ప్రజలు జగన్మోహన్‌రెడ్డిపై ఎంతో నమ్మకం ఉంచారన్నారు. అనంతరం నియోజకవర్గం వారీగా వైఎస్ఆర్ కుటుంబం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పెద్దిరామచంద్రా రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి, చిత్తూరు నియోజకవర్గ బాధ్యులు జంగాలపల్లి శ్రీనివాసులు, మాజీ జడ్పీ ఛైర్మన్ రెడ్డమ్మ, నియోజకవర్గంలోని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో కుటుంబ వినోదాత్మక కథాచిత్రం

రేపల్లె : అంబేడ్కర్ జీవిత చరిత్రను ధారావాహికగా చిత్రీకరించటం ద్వారా గొప్ప స్ఫూర్తి పొందానని కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు, బుల్లితెర ధారావాహికల కథ రచయిత, దర్శకుడు దోనేపూడి దిలీప్‌రాజా పేర్కొన్నారు. ఆయన రేపల్లెలో విలేకర్లతో మాట్లాడారు. 100 ఎపిసోడ్లతో ధారావాహికగా వచ్చిన అంబేడ్కర్ జీవిత చరిత్ర పది చిత్రాలు విజయం సాధించిన సంతృప్తినిచ్చిందన్నారు. స్థానికంగా పాఠశాల, కళాశాల విద్యనభ్యసించిన తాను ఈ ప్రాంతంలోనే పల్లె జీవితాన్ని ప్రతిబింబించే కుటుంబ వినోదాత్మక చిత్రం తీస్తానని తెలిపారు. కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో, నిజాంపట్నం హార్బర్ దగ్గర సుందర ప్రాంతాలు తన చిత్రంలో కనువిందు చేస్తాయన్నారు. తాను దర్శకత్వం వహించే ఈ చిత్రంలో ప్రముఖ నటులు అలీ, రాశి, సప్తగిరి, జయప్రకాష్‌రెడ్డి, రమాప్రభ, గీతాంజలి తదితరులు నటిస్తారని.. రేపల్లె ప్రాంతంలోని కళాకారులు సింగం వరప్రసాద్, బిక్షాలరావు, గుర్నాథరావు తదితరులకు ఏదో ఒక సన్నివేశం లో నటించే అవకాశం ఇవ్వనున్నట్లు దిలీప్‌రాజా వివరించారు.

డిసెంబరులో ప్రాంభంకానున్న ఈ చిత్రానికి నిర్మాతగా రాజోలు శాసనసభ్యుడు గొల్లపల్లి సూర్యారావు వ్యవహరిస్తారన్నారు. కార్యక్రమంలో షేక్ షబ్బీర్, సుందరరామయ్య, అనీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాపిటల్ ఆసుపత్రి ప్రారంభోత్సవం



విజయవాడ : విజయవాడ నగర శివార్లలోని పోరంకిలో ఏర్పాటు చేసిన క్యాపిటల్ హాస్పిటల్స్‌కు విజయ దశమి రోజున ప్రారంభోత్సవం నిర్వహించారు. ఆసుపత్రి ఛైర్మన్ నన్నపనేని ప్రతాప్ మాట్లాడుతూ అత్యాధునిక వైద్యసేవలతో పాటు 200 పడకలు ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటాయన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా అత్యాధునిక త్రీడీ ల్యాప్రోస్కోపిక్ సిస్టమ్, 32 స్లైస్ సీమెన్స్ సీటీస్కాన్ సదుపాయాలు ఈ ఆసుపత్రి ప్రత్యేకతగా వివరించారు. కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్ రేడియాలజీ, యాక్సిడెంట్స్ అండ్ ట్రామా, ల్యాప్రోస్కోపీ, బెరియాట్రిక్ సర్జరీ, పిడియాట్రిక్స్, నియోనాటాలజీ, ఈఎన్‌టీ తదితర విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఎండీ మన్నే హరీష్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.సురేష్‌కుమార్, పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి, ఆసుపత్రి ప్రధాన వైద్యులు కొడాలి వెంకట ఉమాకాంత్, వైద్య ప్రముఖులు బొప్పన వెంకటరత్నం, పువ్వాడ రామకృష్ణ, పోరంకి ఉపసర్పంచి అనుమోలు ప్రభాకరరావు, ప్రముఖులు బొప్పన భవకుమార్, అన్నాబత్తుని శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ప్రత్యేకం అభినందనలు

## తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్

తిరుమల : తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు విజయవంతంపై తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ఆనందం వ్యక్తం చేశారు. ఇందుకోసం కృషి చేసిన వారందరికీ అభినందనలు తెలిపారు. అందులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలలో ఈవో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ నేను ఈవోగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా బ్రహ్మోత్సవాలు జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా, టెలిఫోన్‌లో నాతో మాట్లాడి పలు ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి మార్గదర్శకాలతో పని చేశాం. పలు పనులు చేపట్టి భక్తకోటికి విస్తృతంగా సేవలందించాం. ఇందుకోసం చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెపుతున్నానని అన్నారు. లక్షలాది మంది భక్తులు తిరుమలకు వచ్చారు. ఓపిక, సంయమనం, భక్తిభావంతో తరలివచ్చి ఉత్సవాలు విజయవంతంకావడానికి కృషి చేశారు. 3 నెలలుగా విరామం లేకుండా తిరుమల జేఈవో శ్రీనివాసరాజు కష్టపడి ప్రణాళికతో బ్రహ్మోత్సవ పనులు పూర్తి చేయించారు. గత కొన్నేళ్ల అనుభవాలతో సౌకర్యాలు మెరుగుపర్చారు. తిరుపతి ఎస్పీ అభిషేక్ మహంతి కొత్తగా వచ్చారు. అయినా విశేష కృషితో చిన్నపాటి ఘటన లేకుండా ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించడానికి చర్యలు తీసుకున్నారు. ఎస్పీ చిత్తశుద్ధితో చేసిన చర్యలు మంచి ఫలితాలనిచ్చాయి. తితిదే సీవీఎస్వో రవికృష్ణ కూడా నా తర్వాతనే వచ్చారు. కొత్తగా వచ్చినా యంత్రాంగంతో పని చేయించి సహకరించారు. పోలీసు యంత్రాంగంతో సమన్వయం సాధించి పైనుంచి కింది స్థాయి వరకు పని చేయించారని ప్రశంసించారు. ప్రధాన అర్చకులు రమణదీక్షితులు, కంకణభట్టాచార్యులు వేణుగోపాలదీక్షితులు, ఆగమ సలహాదారు సుందర వరదభట్టాచార్యులు, ఆలయ ఓఎస్డీ డాలరు శేషాద్రి, బొక్కసం బాధ్యులు గురురాజారావు కష్టపడి పని చేశారని కితాబునిచ్చారు. ఉత్సవాల్లో 3 వేల మంది శ్రీవారికి సేవకులు, వేయి మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ పని చేసి విశేష సేవలందించారని తెలిపారు. పారిశుద్ధ్య, ఒప్పంద కార్మికుల పనితీరు బాగుందని, శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ గతం కంటే మిన్నగా నాణ్యమైన ప్రసారాలు అందించి భక్తకోటి మన్ననలు అందుకుందని ప్రశంసించారు. విద్యుద్దీపాలంకరణ బాగుందని, ఇంకా మరింత ఆకర్షణీయంగా చేయాలని గుర్తించినట్లు తెలిపారు. కళాకారులను వివిధ రాష్ట్రాల నుంచి రప్పించే చర్యలు తీసుకోవాల్సి ఉందని చెప్పారు. గరుడసేవ రోజున మరుగుదొడ్లకు దారి తెలియక భక్తులు ఇబ్బంది పడ్డారని, గ్యాలరీలు విస్తరించాలనే సూచనలు ఉత్సవాల్లో వచ్చాయని తెలిపారు. ప్రస్తుత ఉత్సవాల అనుభవాలతో డాక్యుమెంటరీ తయారు చేసి భవిష్యత్తు కోసం ముందస్తు ప్రణాళిక రూపొందిస్తామని వివరించారు.

బ్రహ్మోత్సవాల్లో భక్తుల కోసం కొత్త నిబంధనలేమి పెట్టలేదని తిరుమల జేఈవో శ్రీనివాసరాజు తెలిపారు. తిరుమలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పురటాసి మాసం మూడో శనివారం బ్రహ్మోత్సవాల్లో రానందున కొంత రద్దీ తగ్గారని వివరించారు. భక్తులకు ఇది వరకంటే మిన్నగా శ్రీవారి దర్శనం, అన్నపానీయాలు అందించినట్లు తెలిపారు. గరుడసేవ రోజున 7 వేల నాలుగు చక్రాల వాహనాలను మాత్రమే అనుమతించాలనే నిబంధన పెట్టుకున్నామని, అయినా పాటించకుండా 8 వేలకుపైగా అనుమతించినట్లు చెప్పారు. సమావేశంలో తితిదే సీవీఎస్వో రవికృష్ణ, పీఆర్వో రవి పాల్గొన్నారు.

# మూడు పురపాలక సంఘాలకు పురస్కారాలు

రామచంద్రపురం : జిల్లాలో ఏడు పురపాలక సంఘాలు, మూడు నగర పంచాయతీలు, రెండు కార్పొరేషన్లు ఉండగా వాటిలో రామచంద్రపురం, మండపేట, పెద్దాపురం పట్టణాలకు స్వచ్ఛ పురస్కారాలకు ఎంపిక చేసింది. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న గాంధీ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయా పట్టణాల కమిషనర్లు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డులు అందుకోవాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆయా పట్టణ కమిషనర్లకు సమాచారం అందించింది. ఆరు అంశాల్లో ఆయా పట్టణాలకు మార్కులు వేసింది. సామూహిక మరుగుదొడ్లు, ప్రజా మరుగుదొడ్లు, ఇంటింటికి చెత్త సేకరణ, స్వచ్ఛ పాఠశాల, ఉద్యానాల, పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్వహణ అంశాలపై ప్రభుత్వం ముందుగా పురపాలక సంఘాలకు తెలిపింది. వీటిపై సెప్టెంబరు 10వ తేదీ లోగా నామినేషన్లు పంపించాలని కోరింది. దీనితో ఆయా పట్టణాలు నామినేషన్లు పంపించారు. కొన్ని పట్టణాలైతే నామినేషన్లు పంపించకపోవడం విచారకరం. రామచంద్రపురం, మండపేట పట్టణాలు ఆరు అంశాలకు నామినేషన్లు పంపించాయి. మండపేట పురపాలక సంఘం ప్రజా మరుగుదొడ్ల నిర్వహణలో ముందంజలో ఉందని తేలింది. రామచంద్రపురం పురపాలక సంఘం ఇంటింటికి చెత్త సేకరణలో ప్రగతి చూపించింది. పెద్దాపురం పట్టణంలో గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిం చిన శతాబ్ది పార్కు నిర్వహణకు ఈ పురస్కారం వరించింది. మండపేట పట్టణంలో ప్రస్తుతం ఉన్న ఐదు ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ బాగుందని ఎంపిక చేసింది. పెద్దాపురం, మండపేట కమిషనర్లు కూడా పురస్కారాలు స్వీకరించనున్నారు.

# వీఆర్వోపై ఇసుక మాఫియా దాడి


ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు-జమ్మలమడుగు పాత బైపాస్ రహదారిలోని శ్రీవేంకటేశ్వర ఆలయం సమీపంలో సోముల వారిపల్లె వీఆర్వో సుధాకర్ రెడ్డిపై ఇసుక మాఫియాకు చెందిన నలుగురు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. జమ్మలమడుగు రోడ్డు నుంచి ఇసుక లోడుతో వస్తున్న రెండు ట్రాక్టర్లను సంఘటన స్థలం వద్ద వీఆర్వో నిలిపేశారు. అందులో ఒక ట్రాక్టరు రసీదులో రాజుపాళెం మార్గంగా ఉందని గుర్తించారు. దీనిపై భిన్నంగా మరో దారిలో ఎందుకు రవాణా చేస్తున్నట్లు ఆయన ప్రశ్నించారు. ట్రాక్టరుకు సంబంధించి ఆర్టీవో పత్రాలను ఎక్కడ ఉన్నాయో చూపించాలని డ్రైవరును కోరగా స్పందన లేదు. దీంతో ట్రాక్టరును తహసీల్దారు కార్యాలయానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. అప్పటికే చర వాణిలో సమాచారం అందు కున్న ఇసుక మాఫియాలోని నలుగురు వ్యక్తులు వచ్చి వాగ్వాదం పెట్టుకున్నారు. తర్వాత వీఆర్వో సుధాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డారు. దీనిపై ఉప తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డికి ఆయన ఫిర్యాదు చేశారు. కాగా పెన్నా పరివాహకలో అక్రమంగా ఇసుక తరలింపులో కొందరు వీఆర్వోలు మాముళ్లకు పాల్పడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. దీనిపై తహసీల్దారుకు ఫిర్యాదులు అందిన ఇంటి దొంగలపై తీసుకున్న చర్యలు గడపదాటలేదని రెవెన్యూ సిబ్బంది చెబుతున్నారు.

# రూ.5.68 కోట్లతో ఇంజినీరింగ్ పనులు

తిరుమల : శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భక్తుల సౌకర్యార్థం రూ.5.68 కోట్లతో ఇంజినీరింగ్ పనులు చేపట్టినట్లు తితిదే సీఈ చంద్రశేఖరరెడ్డి తెలిపారు. తిరుమలలో ఎస్ఈ రామచంద్రారెడ్డితో కలిసి సీఈ విలేకరులతో మాట్లాడుతూ శ్రీవారి పుష్కరిణిలో 10 మిలియన్ లీటర్ల పరిశుభ్రమైన నీటిని నింపి బ్రహ్మోత్సవాలకు సిద్ధం చేసినట్లు చెప్పారు. వాహనసేవలు తిలకించేందుకు వచ్చిన యాత్రికులకు తిరువీధుల వెంట గ్యాలరీలు, బారికేడ్లు, తాత్కాలిక భజన మండపాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. రూ.2.6 కోట్లతో నూతన సర్వభూపాల వాహనాన్ని సిద్ధం చేశామని, దాత ఇచ్చిన విరాళంతో సహస్రనామ కాసుల హారాన్ని తయారు చేయించామని తెలిపారు. మకర తోరణం, రెండు తిరుచ్చి పీఠాలు, రెండు తండ్లు, ఐదు చిన్న బలిపీఠాలకు బంగారు తాపడం చేసినట్లు చెప్పారు. నూతన శ్రీవారి సేవా సదన్, తిరువేంకటపథం రింగ్ రోడ్డు వద్ద అదనంగా పార్కింగ్ వసతి కల్పించినట్లు వివరించారు. తాత్కాలిక మరుగుదొడ్లు, ఎంబీసీ, మేదరమిట్ట వద్ద అదనంగా రెండు జలప్రసాదం కేంద్రాలు అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. తిరుమలలో ముఖ్యమైన కూడళ్లలో 44 ఎల్‌ఈడీ విద్యుద్దీపాల కటౌట్లు ఆకట్టుకునేలా ఏర్పాటు చేశామని, విద్యుత్ ఆదా చేసేందుకు 60 శాతం ఎల్‌ఈడీ దీపాలు అమర్చామన్నారు. బ్రహ్మోత్సవ మహా ప్రదర్శన వద్ద ప్రత్యేక లైటింగ్‌ను తీర్చిదిద్దామన్నారు. తిరువీధుల వెంట 19, ఇతర ప్రాంతాల్లో 12 వంతున మొత్తం 31 డిజిటల్ తెరలను ఎస్వీబీసీ ప్రసారాల కోసం ఏర్పాటు చేసినట్లు వివరించారు. సమావేశంలో విద్యుత్ విభాగం డీఈ సరస్వతి, ఈఈలు తోట వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాల్గొన్నారు.

# సత్తెనపల్లి పట్టణంలో భారీ చోరీ


## 960 గ్రాముల బంగారం, 3 కిలోల వెండి, నగదు, నిత్యావసర వస్తువుల చోరీ



సత్తెనపల్లి : పండుగకు వూరెళితే.. దొంగలు వూడ్చేశారు. తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని స్వైరవిహారం చేశారు. ఒక ఇంట్లో భారీగా బంగారం, వెండి వస్తువులతోపాటు నగదు చోరీ చేస్తే మరో ఇంట్లో నగదుతోపాటు నిత్యావసర సరకుల్ని కూడా ఎంచక్కా తీసుకెళ్లారు. చోరీ వార్త తెలిసి ఒక్కసారిగా పట్టణ వాసులు కలవరపాటుకు గురయ్యారు. పండుగకు ఇంటిని వదిలివెళ్లిన వారు క్షణాల్లో తిరిగి వచ్చేసి తమ ఇళ్లు భద్రంగా ఉన్నాయో లేవో చూసుకున్నారు. సత్తెనపల్లి పట్టణంలో చాలాకాలం తర్వాత చోటుచేసుకున్న భారీ చోరీ ఇదేనని పోలీసులతోపాటు ప్రజలు భావిస్తున్నారు. చోరీకి సంబంధించిన వివరాలను డీఎస్పీ కాలేషావలి, పట్టణ ఇన్‌ఛార్జి సీఐ బి.కోటేశ్వరరావు విలేకర్లకు వెల్లడించారు. పట్టణంలోని వావిలాల వారి వీధిలో పొట్టి వెంకట కామ పార్థసారథి కుటుంబం నివశిస్తుంది. పార్థసారథి ప్రభుత్వాసుపత్రి వెనుక ఉన్న వీధిలో పుస్తకాల దుకాణం నడుపుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నారు. ఇటీవలే ఆయన పాత సూర్యటాకీసు వద్ద నూతనంగా నిర్మించిన బహుళ అంతస్తుల్లో అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేశారు. మరికొన్ని రోజుల్లో నూతన ఇంట్లో గృహప్రవేశం చేసేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా బ్యాంకుల్లో తనఖా పెట్టిన.. దాచిన బంగారం, వెండి అంతటిని ఇంటికి తీసుకొచ్చారు. బీరువాలో దాచిపెట్టి జాగ్రత్తగా కొన్ని రోజులుగా చూసుకుంటున్నారు. విజయదశమి పండుగకు కుటుంబంతో నరసరావుపేటలోని అత్త ఇంటికి పార్థసారథి కుటుంబం వెళ్లింది. మధ్యాహ్నమే వెళ్లి మరుసటి రోజుకి వద్దామని వారు భావించారు. పండుగను సంతోషంగా కుటుంబంతో జరుపుకుని ఆ ఆనందం నుంచి తేరుకోకముందే ఆ వీధిలో పనిచేస్తున్న పని మనిషి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించి ఫోన్ ద్వారా సమాచారం చేరవేసింది. క్షణాల్లో ఇంటికి చేరుకుని చూస్తే వస్తువులన్నీ చిందరవందరగా ఉన్నాయి. బీరువా వద్దకు వెళితే ఒక్కసారిగా ఆయన గుండెజారినంత పనైంది. బీరువాలో ఉన్న 960 గ్రాముల బంగారం, 3 కేజీల వెండితోపాటు రూ.3 వేల నగదును దొంగలు చోరీ చేశారు. ఇంట్లో ఉన్న బంగారం, వెండి వస్తువులు, నగదుతోపాటు విలువైన సామాన్లన్నింటిని దోచేశారు. జరిగిన విషయాన్ని పోలీసులకు వారు తెలియజేయగా డీఎస్పీ, సీఐలు ఇంటిని సందర్శించి చోరీ జరిగిన తీరును పరిశీలించి పలు ఆధారాలు సేకరించారు.

పార్థసారథి ఇంటికి సమీపంలో నివశిస్తున్న ఐనవోలు లక్ష్మి ఇంట్లోనూ చోరీ జరిగింది. లక్ష్మి తన కుమారుడితో కలిసి ఇక్కడ నివాసముంటుంది. కుమారుడు పండుగకు అత్త గారింటికి వెళ్లడంతో తనకు తోచుబడిగా ఈ వీధికి పక్కనే ఉన్న సంగం బజారులోని కుమార్తె ఇంటికి ఆమె పండుగకు ముందు రోజు వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని గమనించిన దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి లోపలకు ప్రవేశించి రూ.25 వేల నగదును చోరీ చేశారు. కందిపప్పు, మినపప్పుతోపాటు నిత్యావసర సరకులు కొన్నింటిని దొంగలు తీసుకెళ్లారు. రెండు నివాస గృహాల్లోనూ ఏకకాలంలో చోరీలు జరిగి ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. క్లూస్‌టీం రెండు గృహాలను సందర్శించి పలు ఆధారాలను సేకరించింది.

# వృద్ధుల కోసం ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించాలి




తిరుపతి : ప్రతి ఆసుపత్రిలో చిన్నపిల్లలకు, పెద్దలకు వివిధ వైద్యవిభాగాలు ఉన్నట్లే.. వృద్ధులకు సైతం ప్రత్యేక చికిత్సా విభాగాలను ఆసుపత్రుల్లో ప్రారంభించేలా ప్రభుత్వం చొరవ చూపాలని ఎస్వీ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.రమణయ్య కోరారు. శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల, ఎస్వీ వైద్యకళాశాల పూర్వ విద్యార్థుల సంఘం, చిత్తూరు అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో జీసీకాన్-2017 14వ అంతర్జాతీయ వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, పరిశోధన శాస్త్రంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును కళాశాల ఆడిటోరియంలో ప్రిన్సిపాల్, స్వాతంత్ర్య సమరయోధులు టి.సి.రాజన్, జెరియాట్రిక్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ ఎం.ఎస్.శ్రీధర్, డాక్టర్ ఓపీ శర్మ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతే వృద్ధుల ఆరోగ్య సంరక్షణకు సంబంధించి విదేశాల్లో ఇప్పటికే విస్తృతమైన పరిశోధనలు, చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అయితే మన దేశంలో ఇప్పుడిప్పుడే వృద్ధుల ఆరోగ్య సంరక్షణపై ప్రజల్లో అవగాహన కలుగుతోందని తెలిపారు. ప్రభుత్వం చిన్నపిల్లలకు, పెద్దల వైద్యచికిత్సలకు సంబంధించిన విభాగాలను ఏర్పాటు చేసినట్లు వృద్ధుల ఆరోగ్య సంరక్షణపై( జెరియాట్రిక్) దృష్టి సారించాలని కోరారు. నిర్వహించే స్నాతకోత్సవానికి తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు చీఫ్ జస్టిస్ రమేష్‌రంగనాథ్ పాల్గొననున్నట్లు తెలిపారు. జెరియాట్రిక్ అసోసియేషన్ నాయకులు ఎం.ఎస్.శ్రీధర్ మాట్లాడుతూ వృద్ధుల సంరక్షణ అందరి బాధ్యత అని.. ప్రతిఒక్కరూ తమ కుటుంబంలోని పెద్లను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

త్వరలోనే చిత్తూరు జిల్లా జెరియాట్రిక్ అసోసి యేషన్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అంతకుముందు జెరియాట్రిక్ అసోసియేషన్ జాతీయ నాయకులు, అపోలో హాస్పటల్ వైద్యులు డాక్టర్ ఓపీ శర్మ మాట్లాడుతూ వృద్ధుల్లో పలురకాల వ్యాధుల నివారణకు వాక్సినేషన్‌ను వేయించడం చాలా కీలకమన్నారు. చాలా ఖరీదైన నిమోకాకల్, ఇన్‌ఫ్లూయెంజా వ్యాక్సినేషన్‌ను ప్రభుత్వ ఆధ్వర్యంలో వృద్ధులకు వేయించడం ద్వారా చాలావరకు వ్యాధులను నివారించ వచ్చన్నారు. ఎస్వీ వైద్యకళాశాల పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షులు డాక్టర్ రమేష్‌నాథ్ మాట్లాడుతూ వృద్ధుల్లో వస్తున్న వ్యాధులపై ప్రజలకు.. వైద్యులు, వైద్య విద్యార్థులకు వృద్ధుల్లో వచ్చే వ్యాధుల నివారణపై ప్రముఖుల ద్వారా అవగాహన కల్పించనున్నామన్నారు. వృద్ధుల్లో వివిధ వ్యాధులు, చికిత్సా విధానాలపై దేశవ్యాప్తంగా తరలివచ్చిన జెరియాట్రిక్ వైద్యులు సైంటిఫిక్ ప్రోగ్రామ్‌లో ప్రసంగించారు. అనంతరం వారికి జ్ఞాపికలను, ప్రశంసాపత్రాలను అందజేశారు. చివరగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో జెరియాట్రిక్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ ఆర్.రమేష్, డాక్టర్ కిరీటి, డాక్టర్ సుకుమార్, జెరియాట్రిక్ వైద్యులు పాల్గొన్నారు.

# నిద్రలేమి సమస్యను నివారించే.. హెల్తీ బెడ్ టైమ్ డ్రింక్స్



**రాత్రుళ్ళు** నిద్రించడానికి సమస్యగా ఉందా? అలాంటి వారికోసం నిద్రలేమి సమస్యకు పరిష్కారం ఉంది. నిద్రలేమి సమస్యను నయం చేసుకోవడానికి వివిధ రకాల మందులు, వంటింటి చిట్కాలు, ఆయుర్వేద ట్రీట్మెంట్స్ మరియు ట్రిక్స్ తో ఇప్పటికి విసిగెత్తిపోయారా? అయితే ఇవన్నీ కాకుండా కొన్ని బెవరేజెస్ (పానీయాలను )మీరు ఎప్పుడైనా ట్రై చేశారా? ఈ పానియాలు మీరు రాత్రుల్లో త్రాగడం వల్ల గాఢంగా మరియు పీస్ ఫుల్ గా నిద్రించేలా చేస్తాయి. నిద్రకు ఉపక్రమింపచేసే 13 ఆశ్చర్యకరమైన ఆహారాలు రీసెంట్ గా జరిగిన ఒక పరిశోధన ప్రకారం రాత్రి సమయాల్లో 8 రకాల పానీయాలు నిద్ర బాగా పట్టేందుకు ఉపయోగపడు తాయని కనుగొన్నారు . ఈ ఎఫెక్టివ్ డ్రింక్స్ మీరు గాఢంగా నిద్రపోయేలా చేయడం మాత్రమే కాదు, మరుసటి రోజు మీరు మరింత ఉత్సహం, ఆరోగ్యంగా.. అందంగా కనబడేలా చేస్తాయి. వార్మ్ టీ, హెర్బల్ టీ , చాక్లెట్ టీ మరియు మరికొన్ని పానీయాల లిస్ట్ ను మీకోసం..మీరు ప్రయత్నించడం కోసం ఉన్నాయి. వీటిని ప్రయత్నించి మంచి నిద్రను పొందండి. ఇటు అనారోగ్యాన్ని... అటు నిద్రాభంగి మను కలిగించే 10 ఆహారాలు.. బాగా నిద్రపట్టాలంటే కాఫీకి దూరంగా ఉండాలి. ఇది మిమ్మల్ని మేల్కొనేలా చేస్తుంది. మరియు రాత్రుల్లో తీసుకొనే పానియాల్లో షుగర్ చేర్చకుండా తీసుకోవడం వల్ల మరింత యాక్టివ్ గా పనిచేస్తాయి.

మంచిగా నిద్రపట్టేలా చేస్తాయి. మరి 8 బెస్ట్ బెడ్ టైమ్ బెవరేజెస్ ఏంటో ఒక సారి ఈ క్రింది లిస్ట్ ద్వారా తెలుసుకుందాం. మంచి నిద్రతో మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం...

**హాట్ చాక్లెట్:** పాలలో హాట్ చాక్లెట్ సిరఫ్ ను మిక్స్ చేసి త్రాగడం వల్ల పొట్ట నిండుగా ఉన్న అనుభూతి కలిగిస్తుంది మరియు నరాలను విశ్రాంతి పరుస్తుంది.

**మింట్ టీ:** కొద్దిగా నిమ్మరంస మిక్స్ చేసి పుదీనా టీని త్రాగడం వల్ల చిన్న పిల్లలు నిద్రపోయినంత గాఢంగా మీరు నిద్రపోతారు. మీరు నిద్రించడానికి ఒక గంట ముందు ఈ టీని ప్రయత్నించండి.

**చామంతి టీ:** చమోమెలీ టి స్మూతింగ్ బెవరేజ్. రాత్రి పడుకొనే ముందు ఒక గంట ముందుగా త్రాగాలి. ఈ టీ త్రాగడం వల్ల నరాలను విశ్రాంతి పరుస్తుంది మరియు ఒత్తిడి తగ్గిస్తుంది.

**కోక్:** చాలా మంది ఎక్కువగా ఇష్టపడే మరో బెవరేజ్ హాట్ కోక్. నిద్రలేమితో బాధపడే వారు వేడిగా ఉండే కోక్ త్రాగితో స్మూత్‌గా నిద్రపట్టే స్తుంది. దీన్ని మీ డైలీ హ్యాబిట్ గా మార్చుకోవాలి.

**గోరువెచ్చని పాలు:** నిద్రలేమితో బాధపడుతు న్నట్లైతే మీరు ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో ఒక స్పూన్ హనీ మిక్స్ చేసి నిద్రించడానికి ఒక గంట ముందు త్రాగితే మంచి నిద్రపడు తుంది.

**బాదం మిల్క్:** బాదం మిల్క్ లో విటమిన్ ఇ పుష్కలంగా ఉండటం వల్ల, బాదం పౌడర్ ను గోరువెచ్చని పాలలో మిక్స్ చేసి రాత్రి నిద్రించ డానికి ముందు త్రాగాలి.

**హనీ మిల్క్:** ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో ఒక టేబుల్ స్పూన్ తేనె మిక్స్ చేసి త్రాగడం వల్ల వెంటనే నిద్ర పట్టేస్తుంది.

**అల్లం టీ:** వేడి వేడి జింజర్ టీ త్రాగడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. పొట్ట లైనింగ్ కూల్ గా ఉంటుంది. గుడ్ నైట్ రెస్ట్ పొందుతారు.





# ప్రేగు క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ఈ ఆహారాలు తినడం తప్పనిసరి



**పెద్ద** ప్రేగును ప్రక్షాళన (శుభ్రం) చేసుకోవడం చాలా ముఖ్యం. ఇది చర్మానికి కూడా మేలు చేస్తుంది. పెద్దప్రేగు శుభ్రపడటం వల్ల శరీరంలోని మలినాలు మరియు విషాలు శరీరం నుండి బయటకు స్రవించ బడుతుంది. దాంతో డిటాక్సిఫికేషన్ వల్ల చర్మం అందం పెరుగుతుంది. పెద్దప్రేగు సరిగా పనిచేయ నట్లైతే మీరు మలబద్ధకం మరియు జీర్ణ మరియు పొట్టకు సంబంధించిన రోగాల భారీన పడేలా చేస్తుంది. కాబట్టి పెద్దపేగు సక్రమంగా పనిచేయా లన్నా.. మలబద్ధకం మరియు జీర్ణ సమస్యలను నివారించాలన్నా ఫైబర్ రిచ్ ఫుడ్స్ బాగా సహాయపడు తాయి. వీటితో పాటు కొన్ని కోలన్ క్లీనింగ్ రిచ్ ఫుడ్స్ ను మీ రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవాలి. పెద్ద పేగులో వచ్చే మలబద్దకం వంటి చాలా సాధారణ సవుస్యలను మంచి ఆహారంతోనే నివారించవచ్చు. పురుషుల్లో లైంగిక సామర్థ్యంను పెంచే ఆహారాలు అంతేకాదు... ఇదే ఆహారంతో పెద్ద పేగుకు వచ్చే తీవ్రమైన సవుస్య అయిన క్యాన్సర్ లాంటి వాటినీ సవుర్థంగా నివారించవచ్చు. పెద్దపేగులో జీర్ణమైన ఆహారం తేలిగ్గా ముందుకు కదిలేందుకు ఉపయోగపడేది ఈ పీచు పదార్థాలే. పొట్టుతో ఉండే గోధుమ, ఓట్స్, మొక్క జొన్న, జొన్న, సజ్జ, రాగి వంటి తృణధాన్యాల్లో, రాజ్మా, శనగలు, పెసలు, సోయాబీన్ వంటి పప్పుధాన్యాల్లో (పల్సెస్), తొక్కతో పాటే తినదగ్గ తాజా పళ్లు, తాజా కూరగాయుల్లో ఈ పీచుపదార్థాలు ఎక్కువ. పెద్ద ప్రేగు, జీర్ణాశయంను శుభ్రం చేసే 10 ఉత్తమ హోం రెమెడీస్ వీటితో పాటు కొన్ని కోలన్ క్లీనింగ్ రిచ్ ఫుడ్స్ ను మీ రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవాలి.ఈ ఫుడ్స్ తో పాటు కొన్ని హోం రెమెడీస్ కూడా అనుసరించాలి. కోలన్ శుభ్రపరచడం వల్ల చిన్న ప్రేగులో ఆరోగ్యకర మైన బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది . ఇది ఎనర్జీ ని అందిస్తుంది. కాబట్టి కోలన్ శుభ్రపరచాలనుకుంటే, డాక్టర్ ను సంప్రదించాలి. అంతకు ముందుగా మనం తినాల్సిన హెల్తీ కోలన్ క్లెన్సింగ్ ఫుడ్స్ ...**గార్లిక్:** వెల్లుల్లి వాసన అంటే పడనివారు చాలా మందే ఉండవచ్చు. అయితే గుండె ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది, అంతే కాదు పెద్దప్రేగు ను శుభ్రపరచేటటువంటి ఆహారాల్లో ఇది ఒకటి. **తృణధాన్యాలు:** వీటిలో లోక్యాలరీస్, లో కొలెస్ట్రా ల్ కలిగి మరియు సులభంగా జీర్ణ అవ్వడానికి సహా యపడే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.

**గ్రీన్ టీ:** లివర్ ను డిటాక్స్ చేస్తుంది. కాబట్టి గ్రీన్ టీ ని తప్పని సరిగా త్రాగాలి. గ్రీన్ టీ బరువు తగ్గడానికి కూడా బాగా సహాయపడుతుంది.

**గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్:** గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ ఆకుకూరలు కోలన్ (పెద్ద ప్రేగును)శుభ్రం చేయడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. (జీర్ణ కోశాన్ని) శుభ్రంగా ఉంచడానికి సహాయ పడతుంది. **నిమ్మరసం:** సిట్రస్ పండ్లు, ముఖ్యంగా నిమ్మ కోలన్ (పెద్ద ప్రేగును)శుభ్రం చేయడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాసు లెమన్ జ్యూస్ త్రాగడం వల్ల శరీరాన్ని డిటాక్స్ చేసి మరియు శుభ్రపరుస్తుంది. శరీరంలోని మలినాలను తొలగిస్తుంది.

**ఫ్లాక్స్ సీడ్స్:** ఫ్లాక్సీడ్స్ ల ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ యాంటీఆక్సిడెంట్స్ మరియు నేచురల్ ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం ఒక ఉత్తమ మార్గం. ఫ్లాక్ సీడ్స్ నీటిని గ్రహించి కోలన్ ను విస్తృతపరుస్తుంది. దాంతో టాక్సిన్ మరియు మ్యూకస్‌ను శరీరం నుండి బయటకు నెట్టేస్తుంది. దాంతో పాటు, క్యాన్సర్, గుండె జబ్బులను మరియు డయాబెటిస్ ను నివారిస్తుంది. **అవొకాడో:** అవొకాడోలో కూడా ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికం. ఇవి కోలన్ ను శుభ్రం చేస్తుంది. మరియు జీర్ణ సమస్యలను నిరోధిస్తుంది.

ఓమేగా 3 ఫ్యాటీ ఆయిల్స్ పెద్ద ప్రేగు గోడకు ఒక లూబ్రికెంట్ వలే పనిచేస్తుంది. అన్ని ఆహారపు అణువులను మరియు వ్యర్థాలను మరియు విషాలను బయటకు విసర్జింపబడుతుంది.

# కూర్మనాథ వేణుగోపాల స్వామి చరిత్ర

*పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలంలోని పెదకాపవరం అనే గ్రామంలో నెలకొన్ని శ్రీ కూర్మనాథ వేణుగోపాలస్వామి వారి రూపం వెనుక కొంత చరిత్ర ఉంది.. అది తెలిస్తేగాని ఈ స్వామి రహస్యం ఏంటో తెలియదు. 16వ శతాబ్ధంలో ఆనాటి పాలకులు సస్యసంపన్నమైన పెదకపవరంలో శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయాన్ని నిర్మించారు. దాదాపు రెండువందల సంవత్సరాలు ఆ వంశంవారే ధర్మకర్తలుగా వ్యవహరించి స్వామికి సకలభోగాలు జరిపిస్తూవచ్చారు.*

*18వ శతాబ్ధం చివరి రోజుల్లో ఆలయ ధర్మకర్తగా కఠారి శేషన్న వ్యవహరించారు. వారు స్వామికి పరమభక్తులు, ఒక శుభరాత్రివేళ శ్రీ వేణుగోపాలస్వామి శేషన్నకు కలలో కన్పించారు. స్వామివారి దివ్యమంగళరూపం క్రమంగా కూర్మావతారాన్ని సంతరించుకుంది. శేషన్నకు కొన్ని సూచనలు చేశారు. నిద్రలేచిన శేషన్న తన స్వప్న వృత్తాంతాన్ని గ్రామస్థులందరికీ చెప్పారు. ఆరోజు మధ్యాహ్నం అందరూ ఒక్కటిగా చేరి భగవన్నామ సంకీర్తన ప్రారంభించారు. అందరూ గొంతెత్తి కీర్తించే సమయంలో ఒక గరుడపక్షి ఆకాశంలో కనిపించింది. భక్తులందరూ లేచి మేళతాళాలతో ఆ పక్షిని అనుసరించి, ఒక అరమైలు దూరం వెళ్లాక ఒక మట్టిదిబ్బ మీద గరుడపక్షి వాలింది. అందరూ ఆ ప్రదేశాన్ని తవ్వారు. అందులో శేషన్నకు స్వప్నంలో దర్శనమిచ్చిన శ్రీ కూర్మరూపం కనిపించింది. వారి ఆనందానికి అవధులు లేవు.*

*ఆ విధంగా ప్రతిష్టించబడిన శ్రీ కూర్మనాథ వేణుగోపాలస్వామి రూపం మరెక్కడా కనిపించదు. ఆనాటి ఉయ్యూరు ఎస్టేట్ జమీందారులు 50 ఎకరాల ఈనాము స్వామికి దానమిచ్చారు. అప్పటి నుంచి స్వామివారికి నిత్యోత్సవ పక్షోత్సవాదులైన వేడుకలు మహావైభవంగా జరుగుతున్నాయి.*

*నవవిధ భక్తుల్లో దర్శనభక్తిని కోరుకునే భక్తులు ఈ స్వామి దివ్యమంగళరూపాన్ని చూసి ధన్యులవ్వాల్సిందే.*

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు

**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జూర్యా మీ=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...

**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.


**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది. **బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.


**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.

**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ



మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్సన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.



# ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు

**మనం** నిద్రించే తీరు మన జీవితంలో ఆనందాన్ని నిర్దేశిస్తుందంటున్నారు తాజా పరిశోధకులు. కుడి వైపు కన్నా ఎడమవైపు ఒత్తిగిలి నిద్రించే వారికి మానసిక ప్రశాంతత ఎక్కువగా ఉంటుందని, వారి జీవితం ఆనందమయంగా ఉంటుందని ఆ సర్వేలో తేలింది. ఎడమవైపు తిరిగి పడుకునే వారు రాత్రుళ్లు సాధారణంగా నిద్రలేవరట. వారికి చక్కని గాఢనిద్ర పడుతుందని ఆ సర్వే నివేదిక చెబుతోంది. కుడి వైపు తిరిగి పడుకునే వారి వదనం కళావిహీనంగా ఉంటుంది. అదే ఎడమవైపు పడుకునే వారి ముఖం ప్రకాశవంతంగా ఉంటుందట.

కుడివైపు పడుకునే వారు ఉదయం నిద్రలేవడంతోనే చికాకుగా ఉంటారట. అలాగే ఆఫీసులో కూడా వారు అశాంతిగా ఉండి ఉద్యోగంపై దృష్టిని నిమగ్నం చేయలేరట. అయితే ఎడమవైపు పడుకునే వారు ఆఫీసులో సంతోషంగా పనిచేస్తారు కాని కుడివైపు వారే బాగా గడిస్తారని ఈ సర్వే తేల్చింది. అలాగే కుడివైపు పడుకునేవారికి ఉద్యోగ జీవితం నచ్చదట.

కాని ఎడమవైపు నిద్రించే వారు తాము చేస్తున్న ఉద్యోగాన్ని ప్రేమిస్తారట. ఎడమ పక్క తిరికి పడుకునే వారు ఎంతటి గడ్డు పరిస్థితిలో అయినా నిబ్బరంగా ఉంటారట.

అదే కుడివైపు పడుకునే వారు ఏ చిన్న కష్టం వచ్చినా కలవరపాటుకు గురై మానసికంగా కుంగిపోతారట. ఎడమవైపు పడుకునే వారు ఎప్పుడు ఉల్లాసంగా ఉండటమే కాక ఆశావాద దృక్పథంతో జివిస్తారట.

రాత్రుల్లో ఖచ్చితంగా 8 గంటలు నిద్రపోవడానికి గల కారణాలు ఎడమ వైపు తిరిగి పడుకొనే వారు అనేక వ్యాధులను నివారించుకొనే శక్తి కలిగి ఉంటారు. ముఖ్యంగా, గుండె సంబంధిత సమస్యలు, అలసట, బౌల్ మూమెంట్, మరిన్ని ఇతర సమస్యలను కలిగి ఉంటారు. కాబట్టి, మీ శరీరానికి విశ్రాంతి, మనస్సుతి కలిగి ఉండుటకు ఎడమవైపు తిరిగి పడుకోవడం చాలా ముఖ్యం. ఈ ఆర్టికల్ చదివిన తర్వాత ఎడమైపు తిరిగి నిద్రించడం ఎంత అవసరం, ముఖ్యమో మీరు గుర్తిస్తారు. ఎడమవైపు కాకుండా మరే ఇతర భంగిమలో పడుకొన్నా అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది.

నిద్ర గురించి మీకు తెలియని 12 వాస్తవాలు కుడివైపు తిరిగి పడుకోవడం వల్ల శరీరంలో టాక్సిన్స్ భయటకు నెట్టయేబడదు. దాంతో గుండె పనితీరు మీద మరింత ఒత్తిడి పెగుతుంది. మరియు జీర్ణ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయి. వెల్లకిలా పడుకోవడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలు ఎదురవుతాయి.

ఇది ఆస్తామా మరియు నిద్రలేమి వారికి చాలా ప్రమాధకరమైనది. అధిక నిద్ర వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్.! నివారణ ఎలా? కాబట్టి, ఎడమవైపు తిరిగి నిద్రించడం చాలా ముఖ్యం. అలాగే మన శరీరానికి కూడా ట్రైన్ ఇవ్వాలి. మరి ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలేంటో ఒకసారి క్రింది స్లైడ్ ద్వారా తెలుసుకుందాం...

**తీవ్ర ఆరోగ్య ప్రమాదాలను నివారించుకోవచ్చు:** ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల శరీరంలో టాక్సిన్స్ ను తొలగించడానికి సులభం అవుతుంది. దాంతో అన్ని రకాల ప్రమాధకర జబ్బును నివారించుకోవచ్చు. ఎడమవైపు తిరిగిపడుకోవడం వల్ల శోషరసాలు ఎక్కువగా విడుదలయ్యే శరీరంలో టాక్సిన్స్ ను తొలగించడానికి సహాయపడుతాయి.



**లివర్ మరియు కిడ్నీల పనితీరు మెరుగ్గా ఉంటుంది:** మన నిద్రించే సమయంలో కూడా కాలేయం మరియు కిడ్నీలు మరింత మెరుగ్గా పనిచేయడానికి, శరీరంలో వేస్ట్ ప్రొడక్ట్స్ ను మరియు టాక్సిన్స్ ను తొలగించడానికి ఈ నిద్రాభంగిమ సహాయపడుతుంది.

శరీరంలోని అవయా వాల నుండి వేస్ట్ ను ఎడమవైపు చాలా ఎఫెక్టివ్ గా గ్రహిస్తుంది. దాంతో శరీరం శుభ్ర పడుతుంది.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది:** ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల పొట్ట మరియు ప్రాక్రియాటిక్స్ నేచురల్ గా హ్యాంగ్ అవుతాయి. ఇది తిన్న ఆహారం మరింత ఎఫెక్టివ్ గా జీర్ణం అవ్వడానికి సహాయపడుతుంది.

**సున్నితమైన బౌల్ మూమెంట్:** ఎడమవైపు నిద్రలో ఉన్నప్పుడు, చిన్న ప్రేగుల నుండి పెద్దప్రేవుల్లోకి గ్రావిటి ద్వారా నెట్టడానికి సహాయపడుతుంది. ఇది పొట్టలోని వ్యర్థాలను ఉదయం చాలా మృదువుగా తొలగింపుకు సహా యపడుతుంది.

**హార్ట్ ఫంక్షన్ మెరుగుపరుస్తుంది:** ఎడమ వైపు నిద్రించడం వల్ల గురుత్వాకర్షణ సహాయంతో శరీరభాగాల న్నింటికి రక్తసరఫరా జరిగి, గుండె మీద పనిభారం తగ్గిస్తుంది.

**ఉదయం అలసటను తగ్గిస్తుంది:** ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల లివర్ మరియు గాల్ బ్లాడర్ ఫ్రీగా హ్యాంగ్ అయ్యి పిత్యరసాలు వేస్ట్ కాకుండా, స్వేచ్ఛగా ఉత్పత్తి అయ్యేందుకు సహాయపడు తాయి. తీసుకొన్న ఆహారం చాలా సున్నితంగా జీర్ణం అవ్వడానికి సహాయపడుతుంది.

**ఫ్యాట్స్ కరింగించి, ఫ్యాటీ లివర్ ను నివారిస్తుంది:** కాలేయం మరియు పిత్తాశయం నుండి స్రవించి పిత్త రసాలు తరళీకరణ ప్రక్రియ ద్వారా కొవ్వులు జీర్ణం అవుతాయిని మనందరికీ తెలిసిన విషయమే. అయితే ఎడమవైపు నిద్ర మరింత పైత్య స్రావంకు సహాయపడు తుంది కొవ్వులు జీర్ణమవ్వడానికి సహాయపడుతుంది. దాంతో అదనపు కొవ్వులు కాలేయంలో పేరుకోకుండా నిరోధిస్తుంది.

# చిత్రభాను

## స్నేహానికి జై!

వృత్తిపరంగా పోటీతత్వంతో వుండే మన హీరోలు వ్యక్తిగత జీవితంలో మాత్రం తమ సహచర నటులతో చక్కటి సంబంధ బాంధవ్యాల్ని కలిగివుంటున్నారు. ఇతరుల విజయాల్ని కూడా మనసూర్తిగా అభినందిస్తున్నారు. తమ హీరోనే గొప్ప అనే భావజాలం కేవలం అభిమానులు వరకే అని, తమ మధ్య మాత్రం ఎలాంటి ఇగో సమస్యలు వుండవని చాటిచెబుతున్నారు. పక్క ఫొటోలో చిరునవ్వులు చిందిస్తూ విక్టరీ సింబల్‌ను చూపిస్తున్న అగ్ర హీరోలు ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లను చూస్తే అది




నిజమే అనిపిస్తుంది. ఇంతకి ఈ ఫొటో సందర్భమేమిటంటే..ఎన్టీఆర్ కథానాయకుడిగా నటించిన జై లవకుశ చిత్రం ఇటీవలే విడుదలైన విషయం తెలిసిందే. ఈ సినిమాను రామ్‌చరణ్ ఆదివారం వీక్షించారు. ఈ సందర్భంగా విజయచిహ్నాన్ని చూపిస్తూ ఎన్టీఆర్‌తో కలిసి ఓ ఫొటో తీయించుకున్నాడు. రచయిత కోన వెంకట్ తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసిన ఈ ఫొటో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నది. తెలుగు చిత్రసీమలో ఆరోగ్యకరమైన పరిణామానికి ఇదొక నిదర్శనమని పలువురు ప్రశంసిస్తున్నారు.



## మారి సీక్వెల్‌లో..

ప్రేమమ్(మలయాళం), ఫిదా చిత్రాల్లో సహజ అభినయంతో ఆకట్టుకుంది సాయిపల్లవి. ఈ చిత్రాల్లో ఆమె నటనకు ప్రశంసలు లభించాయి. దాంతో భిన్న భాషల నుంచి ఆమెను పలు అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి. తాజాగా ఆమె తమిళంలో ధనుష్ సరసన ఓ సినిమా చేయనున్నది. వివరాల్లోకి వెళితే..ధనుష్ కథానాయకుడిగా తెరకెక్కిన మారి చిత్రం బాక్సాఫీస్ వద్ద చక్కటి వసూళ్లను సాధించింది. ప్రస్తుతం ఈ సినిమాకు సీక్వెల్‌ను తెరకెక్కించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. బాలాజీ మోహన్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఈ సీక్వెల్‌లో సాయిపల్లవి కథానాయికగా నటించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. వండర్‌బార్ ఫిలింస్ పతాకంపై ధనుష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.



## దేవిశ్రీప్రసాద్ కథ

పూజా రామచంద్రన్, భూపాల్‌రాజు, ధన్‌రాజ్, మనోజ్‌నందం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం దేవిశ్రీప్రసాద్. శ్రీకిషోర్ దర్శకుడు. డి. వెంకటేష్, ఆర్.వి.రాజు, ఆక్రోష్ నిర్మిస్తున్నారు. థియేట్రికల్ ట్రైలర్‌ను ఇటీవల హైదరాబాద్‌లో చిత్రబృందం విడుదలచేసింది. దర్శకుడు మాట్లాడుతూ ఏడాదిన్నర క్రితం ఈ సినిమాను మొదలుపెట్టాను. సందేశంతో పాటు వినోదానికి పెద్దపీటవేసి రూపొందించిన చిత్రమిది. దేవిశ్రీప్రసాద్ ఎవరు? అతడి కథేమిటన్నది ఆసక్తిని పంచుతుంది. వైవిధ్యమైన సినిమాగా తెలుగు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని స్తుంది అని చెప్పారు. త్వరలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని నిర్మాతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజ్ కందుకూరి, బెక్కెం వేణుగోపాల్, నవీన్‌చంద్ర, ధన్‌రాజ్, భూపాల్, మనోజ్‌నందం తదితరులు పాల్గొన్నారు.



## పూరి జగన్నాథ్ మెహబూబా

జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసగా సినిమాల్ని పట్టాలెక్కించడం పూరి జగన్నాథ్ శైలి. తాజాగా ఆయన మెహబూబా పేరుతో కొత్త సినిమాను ప్రకటించారు. ఇందులో పూరి జగన్నాథ్ తనయుడు ఆకాష్ పూరి కథానాయకుడిగా నటించనున్నాడు. గురువారం తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ చిత్ర లోగోను పూరి జగన్నాథ్ విడుదల చేశారు. 1971 ఇండియా-పాకిస్థాన్ యుద్ధ నేపథ్య ప్రేమకథగా ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు పూరి జగన్నాథ్ ట్విట్టర్ ద్వారా తెలిపారు. నా కెరీర్‌లో తొలిసారిగా హై ఇంటెన్స్ లవ్‌స్టోరీని రూపొందించబోతున్నాను. సినిమాను



అక్టోబర్‌లో మొదలుపెడతాం. హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్‌లలో చిత్రీకరణ జరుపుతాం. ఇందులో మంగళూరు అమ్మాయి నేహాశెట్టి కథానాయికగా నటిస్తుంది అని పూరి జగన్నాథ్ పేర్కొన్నారు. పూరి జగన్నాథ్ టూరింగ్‌టాకీస్ పతాకంపై తెరకెక్కించనున్న ఈ చిత్రానికి సందీప్‌చౌతా సంగీతాన్నందించనున్నారు.

## క్వీన్ మొదలైంది!

బాలీవుడ్‌లో మహిళా ప్రధాన ఇతివృత్తంతో తెరకెక్కిన క్వీన్ చిత్రం వంద కోట్లకుపైగా వసూళ్లను సాధించింది. సినిమాటిక్ ఫీల్‌తో కాకుండా వాస్తవికతను ప్రతిబింబిస్తూ నవ్యమైన అనుభూతిని పంచే అందమైన చిత్రమిది. రాణి అనే యువతి కథతో తెరకెక్కుతున్నది. ప్రతికూల పరిస్థితులను దాటుకొని జీవితంలో ఆమె ఎలా ముందడుగు వేసిందనే స్ఫూర్తిదాయక కథాంశంతో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నాం అని అన్నారు నీలకంఠ. ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రం క్వీన్. తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్నది. మను కుమారన్ నిర్మిస్తున్నారు. కంగనా రనౌత్ నటించిన బాలీవుడ్ చిత్రం క్వీన్ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం ఆదివారం ప్రారంభమైంది. పూజా కార్యక్రమాల అనంతరం చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత మనుకుమారన్ క్లాప్‌నిచ్చారు. కోన వెంకట్ స్క్రిప్ట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా తమన్నా మాట్లాడుతూ తెలుగు హీరోయిన్స్ అంటే కమర్షియల్ సినిమాలకు మాత్రమే పరిమితమని, పాటలు, గ్లామర్‌కు మాత్రమే ఉపయోగపడతారనే అపోహ ఉంది. నా సినీ జీవితంలో ఎన్నో విభిన్నమైన పాత్రల్లో నటించాను. మంచి పాత్రలను దర్శకులు నా కోసం సృష్టించారు. ఓ అమ్మాయిని సాధారణ మహిళగా కాకుండా మానవీయ విలువలున్న మంచి మనిషిగా చూపించే చిత్రమిది. క్వీన్ అంటే నా దృష్టిలో కంగనా రనౌతే. ఆమెకు నేను వీరాభిమానిని. ఈ రీమేక్ చేస్తున్నప్పుడు ఆమెతో పోలికలు రావడం సహజం. వాటిని పక్కనపెట్టి ఉత్తమమైన నటనను అందివ్వడానికి ప్రయత్నిస్తాను. 2014లో హిందీలో విడుదలైన క్వీన్ సినిమాను చూడగానే తెలుగులో రీమేక్ చేస్తే ాగుంటుందనిపించింది. ఇందులో నటించే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను అని చెప్పింది. దర్శకుడు నీలకంఠ మాట్లాడుతూ క్వీన్ రీమేక్‌కు తెలుగులో తమన్నా మాత్రమే న్యాయం చేయగలదనిపించింది. నలుగురు వేర్వేరు హీరోయిన్స్‌తో నిర్మాత మనుకుమార్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ రీమేక్‌తో దర్శకుడిగా మలయాళ చిత్రసీమలో అడుగుపెట్టడం ఆనందంగా ఉన్నది అని చెప్పారు. తెలుగులో క్వీన్, తమిళంలో పారిస్‌పారిస్, మలయాళంలో జమ్ జమ్, కన్నడంలో బట్టర్‌ఫ్లై పేరుతో ఈ సినిమాను నిర్మిస్తున్నానని, నాలుగు భాషల్లో ఒకేరోజు విడుదలచేస్తామని నిర్మాత చెప్పారు.

# కోహ్లి నెం.1..



దుబాయి: అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి, ఓపెనర్ రోహిత్‌శర్మ సత్తా చాటారు. ర్యాంకింగ్స్‌లో కోహ్లి నంబర్‌వన్ ర్యాంక్‌లో కొనసాగుతుండగా.. రోహిత్‌శర్మ ఐదో ర్యాంక్ దక్కించుకున్నాడు. ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌ను భారత్ 4-1 తేడాతో గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన రోహిత్‌శర్మ 296 పరుగులు చేశాడు. ఈ సిరీస్ విజయంతో టీమిండియా నంబర్ ర్యాంక్ సైతం దక్కించుకుంది.

రోహిత్‌శర్మ 2016 ఫిబ్రవరిలో మూడో ర్యాంక్‌లో నిలిచాడు. అతడికి కెరీర్‌లో అదే అత్యుత్తమం. మరో ఆటగాడు రహానే నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని 24వ ర్యాంక్‌లో నిలిచాడు.

ఆస్ట్రేలియా ఆటగాళ్లు అరోన్ ఫించ్, డేవిడ్ వార్నర్ సైతం తమ ర్యాంకులు మెరుగుపరుచుకున్నారు. ఫించ్ 9 స్థానాలు మెరుగుపరుచుకుని 17వ ర్యాంక్‌లో నిలవగా.. డేవిడ్ వార్నర్ రెండో ర్యాంక్ దక్కించుకున్నాడు. కోహ్లికి అతడికి కేవలం 12 పాయింట్లు మాత్రమే వ్యత్యాసం ఉంది.

మరోవైపు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో దక్షిణాఫ్రికా లెగ్ స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్ తొలి ర్యాంక్ దక్కించుకోగా... ఆసీస్ బౌలర్ హేజిల్‌వుడ్ రెండో స్థానంలో నిలిచాడు. తాహిర్.. హేజిల్‌వుడ్‌కు మధ్య కేవలం 4 పాయింట్లు మాత్రమే వ్యత్యాసం ఉంది. భారత్ పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఐదో ర్యాంక్‌లో కొనసాగుతుండగా.. స్పిన్నర్ అక్షర్ పటేల్ మూడు స్థానాలు మెరుగుపరుచుకుని ఏడో ర్యాంకులో నిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్ ఆటగాడు షకీబ్-అల్-హసన్ తొలిర్యాంకులో నిలవగా.. ఇంగ్లాండ్ అటగాడు బెన్‌స్టోక్స్ ఐదో స్థానానికి పడిపోయాడు.

**బ్యాటింగ్‌లో టాప్-10**

1. విరాట్ కోహ్లి(877)
2. డేవిడ్ వార్నర్(865)
3. ఏబీ డివిలియర్స్(847)
4. జో రూట్(802)
5. రోహిత్ శర్మ(790)
6. బాబర్ ఆజాం(786)
7. కనె విలియమ్సన్(779)
8. డికాక్(769)
9. డుప్లెసిస్(768)
10. మార్టిన్ గుప్తిల్(749)

**బౌలింగ్‌లో టాప్-10**


1. ఇమ్రాన్ తాహిర్
2. హేజిల్‌వుడ్
3. రబాడా
4. మిచెల్ స్టార్క్
5. జస్ప్రీత్ బుమ్రా
6. ట్రెంట్ బౌల్ట్
7. అక్షర్ పటేల్, హసన్ అలీ
9. రషీద్ ఖాన్
10. సునీల్ నరైన్, లియామ్ ప్లంకెట్

## రోహింగ్యాలను వెనుకకు తీసుకుంటామన్నారు

ఢాకా : ఇటీవల మయన్మార్ నుంచి వలస వచ్చిన వేలాది మంది రోహింగ్యా ముస్లింలను తిరిగి తీసుకెళ్తామని ఆ దేశం ప్రతిపాదించిందని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ఏ హెచ్ మహమూద్ అలీ చెప్పారు. దీనికి సంబంధించి ఇరు దేశాల మధ్య చర్చలు స్నేహపూర్వక వాతావరణంలో జరిగినట్లు తెలిపారు. మయన్మార్ అగ్ర నేత అంగ్ సాన్ సూచీ ప్రతినిధి కియా టింట్ స్వేతో ఈ చర్చలు జరిగినట్లు తెలిపారు. రోహింగ్యా ముస్లింలను తిరిగి తీసుకెళ్ళేందుకు జాయింట్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయడానికి అంగీకారం కుదిరిందన్నారు. రోహింగ్యాలపై సైనిక చర్యను ఆపలేకపోయినందుకు అంగ్ సాన్ సూచీపై విమర్శలు వెల్లువెత్తాయి. ఆమె ఇటీవల మాట్లాడుతూ తనిఖీ చేసి, శరణార్థులను మయన్మార్‌కు తిరిగి అనుమతిస్తామని చెప్పారు.

ఒకే రోజు ఇలా జరగడం...

## చరిత్రలో నిలిచిపోతుంది



విజయవాడ : నగరంలో లక్ష ఎన్టీఆర్ గృహాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. జిల్లాల్లో ఎన్టీఆర్ గృహాలను మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ గృహాల లబ్దిదారులకు నూతన వస్త్రాలను అందించారు. ఒకే రోజు లక్ష గృహాల ప్రవేశం చరిత్రలో నిలిచిపోతుందని సీఎం తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో అవినీతిని సహించేది లేదన్నారు. క్రిస్మస్, సంక్రాంతి సందర్భంగా మరికొన్ని గృహ ప్రవేశాలు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు చెప్పారు.

## కమనీయం ఖాద్రీశుని దర్శనం

కదిరి : దసరా ఉత్సవాల్లో భాగంగా ఖాద్రీశుడు పురవీధుల్లో దర్శించిన జనం తరించారు. ఖాద్రీ నరసింహస్వామికి దసరా వేడుకలలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. నారసింహుని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. పల్లకిపై స్వామివారిని ఆలయం నుంచి పురవీధుల గుండా వూరేగించారు. పురవీధుల్లో దర్శనమిచ్చిన శ్రీవారికి పత్రి, పుష్ప, ఫల, నారికేళాలను భక్తులు సమర్పించారు. భక్తి భావంతో పూజలు చేసి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. పురజనుల నడుమ సాగిన వూరేగింపులో ఖాద్రీశుడు రాయచోటి రోడ్డులోని శమీ మంటపానికి చేరుకున్నారు. మంటపంలో కొలువుదీర్చి ఆస్థాన పూజలు నిర్వహించారు. మంటపానికి ఎదురుగా తూర్పుదిక్కున శమీ వృక్షంలోని ఆయుధాలకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు తెచ్చిన ఫల, పుష్ప నైవేద్యాలను స్వామివారికి సమర్పించారు. పూజల అనంతరం లక్ష్మీనరసింహుని అశ్వ వాహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన అశ్వ వాహనంపై శ్రీవారు పురవీధుల్లో భక్తుల మధ్య వూరేగారు. తర్వాత తిరువీధుల ఉత్సవంతో భక్తులను తరింపచేసి శ్రీవారు ఆలయానికి చేరుకున్నారు. ఉత్సవంలో పాల్గొన్న భక్తాదులకు తీర్థప్రసాదాలను స్వామి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ పచ్చిపులుసు సురేంద్రబాబు, ఈఓ వెంకటేశ్వరరెడ్డి, ఆలయ ధర్మకర్తలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నన్నూ లైంగికంగా వేధించారు

అహ్మదాబాద్: భారత్‌లో ప్రతీ ఒక్క మహిళ ఎప్పుడో ఒకప్పుడు లైంగిక వేధింపులకు గురైన వారేనని, దానికి తాను అతీతురాలిని కాదని ముంబయి ఉత్తర నియోజకవర్గ భాజపా ఎంపీ పూనమ్ మహాజన్ అన్నారు. అహ్మదాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో నిర్వహించిన రెడ్ బ్రిక్ సదస్సులో ఆమె ప్రసంగించారు. తాను చదువుకునే రోజుల్లో కారులో వెళ్లే స్థోమత లేకపోవడంతో వెర్సోవా నుంచి వోర్లి వరకు నిత్యం రైల్లో ప్రయాణించినట్లు చెప్పారు. ఆ సయమంలో కొంత మంది నన్ను అసభ్యకరంగా చూసే వారు. కానీ, వారిని నేను పట్టించుకునేదాన్ని కాదు. అని పేర్కొన్నారు.

మనం మహిళలను దేవతా మూర్తులుగా కొలుస్తాం. కొన్ని విషయాల్లో అమెరికాను కూడా మించిపోయాం. ఇప్పటి వరకు అమెరికాకు ఒక్క మహిళ కూడా అధ్యక్షురాలు కాలేదు. అది భారత్‌లోనే సాధ్యపడింది. అంతేకాకుండా రక్షణ శాఖ, ముఖ్యమంత్రులు ఇలా ఎంతో మంది మన దేశంలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అని పూనమ్ అన్నారు. మహిళలు తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## జాతీయ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు రాష్ట్ర జట్లు



విజయవాడ : కర్ణాటక రాష్ట్రం షిమోగా జిల్లా షికారిపురలో ఈ నెల 4 నుంచి 8వ తేదీ వరకు జరిగే 63వ జాతీయ జూనియర్ బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర జట్లను రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రావు వెల్లడించారు. కేతనకొండలోని సీబీఆర్ అకాడమీలో నిర్వహించిన ప్రాబబుల్స్ శిక్షణ శిబిరం ఆదివారం ముగిసిందని, తుది జట్టును ఎంపిక చేశామని పేర్కొన్నారు. శిబిరం ముగింపు సభకు శాప్ ఓఎస్‌డీ పి.రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఛైర్మన్ చుక్కపల్లి అమర్‌కుమార్, సంయుక్త కార్యదర్శి కె.చంద్రశేఖరరావు, శిబిరం బాధ్యుడు ఎస్.మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బాలుర జట్టు: వైవీ శివకుమార్‌రెడ్డి (కెప్టెన్, తూర్పు గోదావరి), సీహెచ్‌కృష్ణ (తూర్పు గోదావరి), ఎన్‌వీఎస్ఎస్‌కుమార్ బి.జవహర్‌రెడ్డి, కేఎల్‌వీ సాయిసురేష్ (కర్నూలు), ఆర్.వేణు, బి.ప్రత్యూష్, జి.హేమంత్ (విశాఖపట్నం), జి.సతీష్ (పశ్చిమ గోదావరి), ఎస్.సునీల్‌కుమార్ (శ్రీకాకుళం)లు ఎంపికయ్యారు. ఈ జట్టుకు ఎస్.శివరామకృష్ణ (కృష్ణా) కోచ్‌గా, డి.శ్రీనివాసరావు (కృష్ణా) మేనేజరుగా నియమితులయ్యారు.

బాలికల జట్టు: టీవీఎస్‌ఐశ్వర్య (కెప్టెన్, విజయనగరం), కె.దేవిక, ఎస్.శ్రీదేవి, ఆర్.కావ్యశ్రీ (విశాఖపట్నం), ఎస్.కుసుమకుమారి (తూర్పు గోదావరి), ఎం.గౌరమ్మ (కృష్ణా), ఎస్.నిర్మల (కడప), సీహెచ్‌మధుమిత్ర (నెల్లూరు), డి.శ్రావణి, పి.కోటేశ్వరి (గుంటూరు) ఎంపికయ్యారు. ఈ జట్టుకు డీవీఏవీరాజు (విశాఖపట్నం) కోచ్‌గా, జి.రామకృష్ణ (విశాఖపట్నం) మేనేజరుగా నియమితులయ్యారు.

## వైద్యశాస్త్రంలో అమెరికన్లకు నోబుల్ 2017



న్యూఢిల్లీ: భౌతిక, రసాయన, వైద్య, ఆర్థిక శాస్త్రాలతోపాటు సాహిత్యం, ప్రపంచ శాంతికి కృషి చేసి వారికి ఏటా రాయల్ స్వీడిష్ అకాడమీ అందజేసే నోబుల్ బహుమతుల ప్రకటన సోమవారం ప్రారంభమైంది. ఈ ఏడాది వైద్యశాస్త్రంలో నోబుల్ బహుమతిని సంయుక్తంగా ముగ్గురికి ప్రకటించారు. అమెరికాకు చెందిన జెఫ్రీ సి హల్, మైకేల్ రాస్బాష్, మైకేల్ యూ యంగ్‌లను దీనికి ఎంపిక చేశారు. మానవ శరీరంలో అంతర్గత మార్పులు, జీవక్రియలు ఎలా పరిణామం చెందుతాయే అనే అంశంపై ఈ ముగ్గురు చేసిన కృషికి నోబుల్ వరించింది. మానవ శరీరంలో సిరాడియన్ గమనాన్ని నియంత్రించే పరమాణు యాంత్రిక విధానాల ఆవిష్కరణను ఈ ఏటి మేటిగా నోబుల్ ఫౌండేషన్ పేర్కొంది. తెనెటీగల నమూనా ఆధారంగా మానవుల జీవక్రియలను నియంత్రించే జన్యువులను వేరుచేసిన ఈ శాస్త్రవేత్తలు, జన్యువు కణంలోని ప్రొటీన్లు ఎలా రూపాంతరం చెందుతాయే నిరూపించారు. రోజులో మానవ అంతర్గత జీవ గడియారం ఖచ్చితత్వంతో వేర్వేరు దశలలో చూపించే తేడాలను గమనించారు. మానవ ప్రవర్తన, హార్మోన్ల స్థాయి, నిద్ర, శరీర ఉష్ణోగ్రత, జీవక్రియ లాంటి క్లిష్టమైన పనులను ఎలా నియంత్రిస్తుందనే విషయాన్ని పరిశోధనలో గుర్తించారు. న్యూయార్క్‌కు చెందిన 72 ఏళ్ల జేసీ హల్ యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్, కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో దీని కోసం పనిచేశారు. వాల్థమ్‌లోని బ్రెండియస్ యూనివర్సిటీలో దశాబ్దాలుగా బోధనలో కొనసాగుతున్నారు. కన్సాస్ నగరానికి చెందిన 73 ఏళ్ల రాస్బాష్ మాస్సాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్, యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్‌లో విద్యాభ్యాసం పూర్తిచేసి హల్‌తోపాటు ఇదే వర్సిటీలో ఆచార్యుడిగా విధులు నిర్వహిస్తున్నారు. మియామికి చెందిన 68 ఏళ్ల యంగ్ టెక్సాస్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తిచేసి, స్టాన్‌ఫర్డ్ వర్సిటీలో పోస్ట్-డాక్టోరల్ ఫెలోగా పనిచేశారు.

## కలెక్టర్ సారథ్యంలో తొలిసారి వేడుకలు

అమరావతి: దుర్గ గుడిలో దసరా వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించి ఇది మూడో ఏడాది. రాష్ట్ర వేడుక అంటే కలెక్టర్ సారథ్యంలో అన్ని శాఖల అధికారులు ముందుకొచ్చి వారంతట వాళ్లే ఏర్పాట్లు చేసుకుని.. నిర్వహణలో పాల్గొనాలి. కానీ.. గత రెండేళ్లు ఇలా జరగలేదు. దుర్గగుడి ఈవో మీదే భారమంతా పెట్టేసి.. మిగతావాళ్లు మీరు చెబితే చేస్తామన్నట్టుగా చూసేవాళ్లు. కలెక్టర్ సైతం గతంలో దుర్గగుడి వేడుకల్లో పెద్దగా జోక్యం చేసుకోలేదు. దీంతో రెవెన్యూ, వైద్య, ఆరోగ్య, నగరపాలక సంస్థ సహా ఇతర విభాగాలన్నీ.. కేవలం పైపైన విధుల్లో పాల్గొని ఇది తమ బాధ్యత కాదన్నట్టుగా వచ్చి వెళ్లిపోయే వాళ్లు. కానీ ఈసారి కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, ఈవో సూర్యకుమారి, డీసీపీ కాంతి రాణా.. దసరా వేడుకల నిర్వహణలో కీలకంగా వ్యవహరించారు. కలెక్టర్ లక్ష్మీకాంతం పది రోజులూ నిత్యం ఉదయం, సాయంత్రం వచ్చి.. క్యూలైన్లు సహా ప్రసాదాల కౌంటర్లు, అన్నదాన కేంద్రం, దర్శన ప్రాంగణం, క్లోక్‌రూం, చెప్పుల స్టాండ్లు, వైద్య శిబిరాల నిర్వహణ, నీళ్లు, పాలు పంపిణీ.. సహా అన్నింటినీ పరిశీలించి భక్తుల నుంచి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉందని సమాచారం అందగానే.. అర్ధరాత్రయినా ఆలయానికి చేరుకుని పరిష్కరించారు. భక్తులు నీటికి ఇబ్బంది పడుతున్నారని తెలిసి.. వెంటనే రాత్రికి రాత్రి మంచినీటి ప్యాకెట్లను లక్షల సంఖ్యలో తెప్పించారు. వైద్య శిబిరాలను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచారు. అందువల్లే క్యూలైన్లలో ఉండే భక్తులు పది రోజుల్లో.. 49 వేల మంది వైద్య సహాయం పొందారు. పది రోజుల్లో 20 లక్షల మంచినీటి ప్యాకెట్లను, 2.5 లక్షల మజ్జిగ ప్యాకెట్లను, చిన్న పిల్లలకు వేడి పాలను అందజేశారు. ఉత్సవాల తొలిరోజు కేవలం వాటర్ ట్యాంకుల ద్వారా మాత్రమే నీటిని అందుబాటులో ఉంచారు.

## భక్తిశ్రద్ధలతో సాయిబాబా పుణ్యతిథి వేడుక

అనంతపురం: సబ్‌కా మాలిక్ ఏక్ అన్న నినాదంతో యావత్ మానవాళికి శాంతి సందేశాన్ని అందజేసిన అవతారపురుషుడు సాయినాథుడు. షిరిడి పుణ్యక్షేత్రంతో తిరుగుతూ సాటివారికి సాయం చేయడం.. భగవంతునికి సేవ చేయడమేనని చాటిచెప్పారు. మహనీయుడు షిరిడి సాయిబాబా మహాసమాధి చెంది 99 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నగరంలోని పలు ఆలయాల్లో సాయినాథుని పుణ్యతిథి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేణుగోపాల్‌నగర్, రామచంద్రనగర్, మూడోరోడ్డు, చెరువుకట్ట, టెలిఫోన్ భవన్ వద్ద ఉన్న సాయిబాబా ఆలయాల్లో విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రనగర్‌లోని ఆలయంలో 99 కిలోల పలురకాల పుష్పాలతో బాబాకు అభిషేకం చేశారు. ఆలయంలో 99 ప్రమిదలను వెలిగించారు. మూడో రోడ్డులో సాయినాథుని దివ్యచరితను వినిపించారు.

## హాకీ విజేత అనంత

అనంతపురం : నెల్లూరు జిల్లాలో ఇటీవల జరిగిన పాఠశాల క్రీడల అండర్-17 హాకీ పోటీల్లో జిల్లా బాలికల జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఒక్క ఓటమి కూడా లేకుండా వరుస విజయాలతో జట్టు ఆకట్టుకుంది. ఫైనల్లో అనంతపురం జట్టు కడప జట్టుపై 2-0తో ఘన విజయం సాధించింది.

విజయంతో తిరిగొచ్చిన జట్టును డీఈఓ లక్ష్మీనారాయణ, పాఠశాల క్రీడల సమాఖ్య జిల్లా కార్యదర్శి వేణుగోపాల్‌రావు, పీఈటీ చంద్రశేఖర్ అభినందించారు. ముగ్గురు బాలికలు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. క్వార్టర్ ఫైనల్లో కర్నూలు జిల్లాతో, సెమీఫైనల్లో చిత్తూరుతో తలపడిన అనంతపురం జట్టు అలవోకగా విజయం సాధించింది.


## పురపాలక సంఘ కార్యాలయం, విజయనగరం

**శ్రీశ్రీశ్రీ పైడితల్లమ్మ వారి జాతర మహోత్సవము సందర్భంగా విజయనగరం పురపాలక సంఘం ద్వారా భక్తుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లు తీసుకున్న చర్యలు - ప్రజలకు సూచనలు**

**(1) మంచినీటి సరఫరా :** ప్రజలకు మరియు భక్తులకు రక్షిత మంచినీటి సరఫరా ఏర్పాటు చేయడమైనది. హెూటల్స్, ఇతర ఫలహార విక్రయ శాలల్లో రక్షిత మంచినీటిని మాత్రమే (క్లోరినేటెడ్) సరఫరా చేయాలని ఆదేశాలివ్వడం జరిగింది. మరియు యాత్రికులకు సౌకర్యార్థము రక్షిత మంచినీటి కేంద్రాలు (1) కొత్తపేట ఎస్.ఆర్. గేట్, (2) పాత బస్‌స్టాండ్ దగ్గర, (3) మునిసిపల్ ఆఫీసు దగ్గర, (4) గంటస్తంభం, (5) విపణికల్ప కాంప్లెక్స్ (6) అమ్మవారి గుడి ఎదురుగా (7) కోట జంక్షన్, (8) బాలాజీ జంక్షన్ (9) ఆర్.టి.సి. కాంప్లెక్స్, (10) ఆర్ ఎస్ రోడ్డు, (11) కన్యకాపరమేశ్వరి ఆలయం, (12) దాసన్నపేట రైతు బజారు, (13) కొత్తపేట రింగ్ రోడ్ పోలీస్ బీట్ ఈ ప్రాంతాల నందు మంచినీటి కేంద్రాలు ఏర్పాటు చేయబడినది.

**(2) తాత్కాలిక మరుగుదొడ్లు :** (1) కోట జంక్షన్, (2) ఆర్.టి.సి. కాంప్లెక్స్, (3) లయన్స్ క్లబ్ (4) రింగ్ రోడ్ రైతు బజార్ (5) అమ్మవారి గుడి ఖాళీ ప్రదేశము (6) జిల్లా పరిషత్ జంక్షన్ (7) కోడి రామ్మూర్తి పార్క్ (8) రాజీవ్ స్టేడియం, (9) కొత్తపేట జంక్షన్ (10) రైల్వే స్టేషన్

**(3) పారిశుద్ధ్యం :** పండుగ దినాలలో ప్రత్యేక పరిశుభ్రతా చర్యలు చేపట్టబడుచున్నవి. ప్రత్యేకంగా పండుగ దినాల్లో ఆలయ పరిసరాలు, ఎంజి రోడ్డు, వగైరా ప్రాంతాలలో షిఫ్టు పద్ధతిలో రేయింబవళ్లు పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు అవసరమైన సిబ్బందిని వినియోగించడం జరుగుతున్నది. యాత్రికుల సౌకర్యార్థము 7 తాత్కాలిక మూత్రా విసర్జన శాలలు ఈ దిగువ తెలుపబడిన స్థలముల వద్ద ఏర్పరచబడినవి. (1) బొంకుల దిబ్బ, (2) ప్రకాశం పార్కు (3) రైల్వే స్టేషన్ రోడ్డు (4) రాజీవ్ స్పోర్ట్స్ స్టేడియం (5) సింహాచలం మేడ (6) కొత్తపేట వాటర్ ట్యాంక్, (7) వెటర్నరీ హాస్పిటల్ (8) అమ్మవారి గుడి ఎదురుగా (9) అయోధ్య మైదానం వద్ద, అమ్మవారి గుడి ఎదురుగా హాస్పిటల్ వెనుక మరియు రాజీవ్ స్టేడియం విచక్షణా రహితముగా మల మూత్ర విసర్జన చేయరాదని, ప్రత్యేక మూత్ర విసర్జన శాలలు మాత్రమే ఉపయోగించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.



శ్రీమతి ఎస్.డి. అనిత
కమిషనర్
విజయనగరం పురపాలక సంఘం



శ్రీ ప్రసాదుల రామకృష్ణ
చైర్‌పర్సన్
విజయనగరం పురపాలక సంఘం

వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ సభ్యులు, విజయనగరం పురపాలక సంఘం









Editor : Bete Sai Trilok, Printed and Published by Bete Chandra Sekhar on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from D.No:58-3-15/1A, Atchamma Street, Patamata, Vijayawada-520 010, A.P. and Printed at **VIJAYABHANU PRESS,** D.No.9-3-17, Pithapuram Colony, Visakhapatnam -530 003, RNI No.APTEL/2008/24468, ☆ e-mail: vijayabhanudaily@gmail.com